


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 03-12-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 80 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ఏపీ అసెంబ్లీలో ఆమోదం పొందిన

# కాపు రిజర్వేషన్ బిల్లు

- కాపులను బీసీల్లో చేర్చేందుకు బాబు భరోసా
- ఎన్నికల హామీలు నెరవేరుస్తున్నాం
- కాపుల రిజర్వేషన్ వల్ల బీసీలకు అన్యాయం జరగనివ్వం
- కాపులో ఉపవర్గాలకు 5 శాతం రిజర్వేషన్
- ఎస్టీల జాబితాలోకి వాల్మీకి, బోయలు
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసనసభ కాపుల రిజర్వేషన్ బిల్లు - 2017కు శనివారం ఆమోదం తెలిపింది. బిల్లుకు ఆమోద ముద్ర వేసిన సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో మాట్లాడారు. బ్రిటీషర్ల కాలం నుంచి 1956 వరకూ కాపులు బీసీలుగా ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తర్వాత వారిని ఓసీల్లో చేర్చి, రిజర్వేషన్లు తీసేశారని చెప్పారు. కాపులను బీసీల్లో చేరుస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు హామీ ఇచ్చారు. అందుకు అనుగుణంగా క్షేత్ర స్థాయిలో కాపుల స్థితి గతుల్ని తెలుసుకోవడం కోసం గతేడాది మంజునాథ కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

శనివారం ఉదయం సభ ప్రారంభం కాగానే ఈ బిల్లును బీసీ సంక్షేమ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సభలో తరువాయి 2లో

## సామాజిక న్యాయానికి టీడీపీ కట్టుబడి ఉంది

### మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి: కాపులకు రిజర్వేషన్ బిల్లుపై సభలో జరిగిన చర్చలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే సామాజిక న్యాయమని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు. అన్ని వర్గాలు సమానంగా అభివృద్ధి చెందాలనేది తమ లక్ష్యమని పేర్కొన్నారు. 2014 ఎన్నికల ప్రణాళికలో కాపుల రిజర్వేషన్లను పొందుపరిచామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్న ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. గతంలో ఉన్న నేతలు కాపులను తరువాయి 2లో



కాపు రిజర్వేషన్ బిల్లుపట్లఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు పుష్పగుచ్ఛాన్నిచ్చి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్న రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు

### కాపుల అభివృద్ధే

## టీడీపీ ధ్యేయం



అమరావతి : తెదేపా ఎమ్మెల్యే బోండా ఉమ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును పరిగణనలోకి తీసుకుని బీసీల్లో కాపులను చేర్చే అంశంపై లోతుగా కసరత్తు చేశామని చెప్పారు. బీసీ కమిషన్ ఏర్పాటు చేసి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అభిప్రాయాలు సేకరించినట్లు వెల్లడించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం కాపుల కోసం పది రూపాయాలు కూడా వెచ్చించలేదని విమర్శించారు.

## బిజినెస్ ఈవెంట్ అద్భుతం

### ట్రంప్‌కి ప్రధాని మోదీ ఫోన్...



న్యూఢిల్లీ: అంతర్జాతీయ వాణిజ్యవేత్తల సదస్సు (జీఈఎస్) విజయవంతం కావడంపై ప్రధాని మోదీ, అమెరికా అద్యక్షుడు ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల అమెరికా, భారత ప్రభుత్వాలు హైదరాబాద్ వేదికగా జీఈఎస్-2017 నిర్వహించిన సంగతి తెలిసిందే. దాదాపు 150 తరువాయి 2లో

## బీసీలకు అన్యాయం చేయం

అమరావతి: టీడీపీకి బీసీలు వెన్నుముక లాంటి వారని వారికి అన్యాయం చేయబోమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కాపులకు ప్రత్యేక రిజర్వేషన్లపై బీసీల నుంచి వ్యతిరేకత వస్తోందన్న వాదనలపై ఆయన స్పందించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెవవేరుస్తున్నాం. చరిత్రలో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాపులకు న్యాయం జరుగుతోందంటే అది టీడీపీ హయాంలోనే. కాపులకు ఇటీవల ఓ ప్యాకేజీ ఇచ్చాం. కార్పొరేషన్ పెట్టాం. రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమ న్యాయం చేయాలన్నదే నా ఉద్దేశం. కాపులకు రిజర్వేషన్లపై జస్టిస్ మంజునాథ కమిషన్ వేశాం. బీసీ కమిషన్ అన్ని జల్లాల్లో తిరిగి కాపుల ఆర్థిక స్థితిగతులను అధ్యనయం చేసింది అని చంద్రబాబు తెలిపారు. వాల్మీకి, బోయలను ఎస్టీల్లో చేర్చాలంటూ ఏపీ తరువాయి 2లో

## లక్షద్వీప్‌లో 'ఓఖీ' బీభత్సం


- పలు ఇళ్ల నేలమట్టం .. దెబ్బతిన్న సమాచార వ్యవస్థ
- మినికోయిలో 14 సెం.మీ. వర్షపాతం
- గంటకు 130 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు
- కన్యాకుమారిలోనూ జనజీవనం అతలాకుతలం
- సహాయకచర్యలు చేపడుతున్న నేవీ, ఎయిర్‌ఫోర్స్, తీర ప్రాంత సిబ్బంది



కవరత్తి: కేంద్ర పాలిత ప్రాంతం లక్షద్వీప్‌ను 'ఓఖీ' తుపాను వణికిస్తోంది. తుపాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల లక్షద్వీప్ దీవుల్లో పలు ఇళ్ల నేలమట్టమయ్యాయి. బలమైన ఈదురు గాలులతో వందల సంఖ్యలో కొబ్బరి చెట్లు నేలకూలాయి. సమాచార వ్యవస్థ దెబ్బతింది. మినికోయి దీవిలో శనివారం ఉదయం వరకు 14 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కల్పెనీ, మినికోయి ప్రాంతాల్లో అనేక ఇళ్లు కుప్పకూలాయి. గంటకు 120-130 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఇప్పటికే పెను తుపానుగా మారిన ఓఖీ వల్ల వచ్చే 24 గంటల్లోనూ లక్షద్వీప్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. అటు కన్యాకుమారిలోనూ ఓఖి తుపాను బీభత్సం తరువాయి 2లో

## కాంగ్రెస్ అంతరించిపోవడం ఖాయం



సూరత్: భాజపా ప్రజల్లో విశ్వసనీయతను పెంచుకుంటుంటే.. కాంగ్రెస్ కొద్దికొద్దిగా అంతరించిపోతుందని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్‌జైట్లీ అన్నారు. శనివారం ఆయన గుజరాత్‌లోని సూరత్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పలు అంశాల గురించి ప్రస్తావించారు. భాజపాకు గుజరాత్ చాలా ప్రత్యేకమైన ప్రదేశమని జైట్లీ తెలిపారు. గత కొన్నేళ్లుగా భాజపా ఈ రాష్ట్రానికి తన సేవలను అందిస్తోందని తరువాయి 2లో




### టేకిట్-ఈజీ



పట్టుబడతానని దిగులు పడే బదులు... ఏసిబికి చిక్కిన మీ సీనియర్ల సలహాలు తీసుకోరాదూ..!

## కాపులకు న్యాయం జరుగుతుందా?

- ప్రజల దృష్టి మరల్చేందుకే తెరమీదకు కాపు రిజర్వేషన్లు
- ఏ లెక్క ప్రకారం 5శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు
- మంజునాథ కమిషన్ నివేదిక బహిర్గతం చేయండి



అమరావతి : పోలవరం ప్రాజెక్ట్ అంశాన్ని ప్రజల దృష్టిని మరల్చేందుకే చంద్రబాబు నాయుడు... కాపు రిజర్వేషన్లను తెరపైకి తీసుకొచ్చారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు విమర్శించారు. శాస్త్రీయత లేని నివేదికలను ఆధారంగా చేసుకొని తీర్మానాలు చేస్తే భవిష్యత్తులో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. చంద్రబాబు ప్రభుత్వం మరోసారి కాపులను మోసం చేస్తుందని అంబటి రాంబాబు ధ్వజమెత్తారు.

ఆయన శనివారం విజయవాడలోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో తరువాయి 2లో

# సుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలి
# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం



అనకాపల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసమర్థత పాలనతో మూతబడిన, తుమ్మపాల, సుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని, లేకుంటే, తగిన మూల్యం చెల్లించు కోక తప్పదని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త పార్లమెంటరీ, పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్, ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలో వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో జరిగిన, అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా, కోపరేటీవ్, సెక్టారుతో నడుస్తున్న సుగర్ ఫ్యాక్టరీలకు, తీరని అన్యాయం జరుగుతుందన్నారు. రైతులకు వ్యవసాయమే దండగని, చెప్పి, ఎన్నికలలో లేని పోని, ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు, సుగర్ ఫ్యాక్టరీలు విషయంలో రైతులకు, కార్మికులకు, తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు హాయంలో మూతపడిన, తొమ్మిది ఫ్యాక్టరీలను, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, అధికారంలోకి వచ్చిన తరువాత తెరిపించి, రైతులకు, అండగా, నిలిచారన్నారు. తరువాత మళ్లీ చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు అయినప్పటికీ, సుగర్ ఫ్యాక్టరీల పరిస్దిది అగమ్య గోచరంగా ఉందన్నారు. జెండాలు వేరైనా, ఏజెండా ఒకటిగా, అఖిలపక్షాలు పోరాటం చేసి, మూతబడిన, సుగర్ ఫ్యాక్టరీని, తిరిగి తెరిపించే వరకు పోరాటం చేయాలన్నారు. వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న, ఏకైక సుగర్ ఇండస్ట్రీని మూతపడే విదంగా, ముఖ్యమంత్రి వ్యవహరించడంపై, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అధికారంలోకి వచ్చిన, చంద్రబాబు నాయుడు, సుగర్ ఫ్యాక్టరీని మూసివేసి, అమ్మకాలకు ప్రయత్నం చేస్తే, ఉద్యమాలు చేసి కోర్టుకు వెళ్లి, నిలుపుదల చేసామన్నారు. రైతులు, షేర్ దనంతో కొనుగోలు చేసిన, సుగర్ ఫ్యాక్టరీని చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత, రైతులకు, కార్మికులకు అప్పు చూపించి, ప్రభుత్వ వాటా ఎక్కువగా ఉందనే విదంగా, కబుర్ల చెప్పడం హాస్యస్పందంగా ఉందన్నారు. నెలజీతం లేకపోతేనే కార్మికుడు బ్రతకలేని ఈ రోజుల్లో, సుమారు 40 నెలలు జీతం లేకుండా కార్మికులు సుగర్ ఫ్యాక్టరీని నమ్ముకుని జీవిస్తున్నారని, అటువంటి ఫ్యాక్టరీకి జీవం లేకుండా, చేసారన్నారు. ఎలక్షన్‌లో పోటి చేసే ప్రతీ నాయకుడు సుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత, చేతులు దులుపుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది సుగర్ ఫ్యాక్టరీని తెరిపించే విదంగా అఖిలపక్ష నాయకులు అంతా, ఒంటి తాడుపై, నిలబడి, పోరాటం చేయాలన్నారు. సిపిఎం నాయకుడు బాలకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికల ముందు, వాగ్దానం చేసిన మాటను, నిలుపుకుని సుగర్ ఫ్యాక్టరీని ఈఏడాది క్రషింగ్ జరిగే విదంగా, చర్యలు తీసుకోవాలని లేకుంటే, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆమ్ ఆద్మీపార్టీ నాయకులు గుప్తాజీ రైతు సంఘం నాయకుడు, ప్రజావేదిక పార్టీ నాయకులు కనిశెట్టి సురేష్ బాబు, సిపిఐ పార్టీ నాయకులు భద్రం వైఎస్ఆర్ పట్టణ అధ్యక్షుడు జానీ, ప్రధాన కార్యదర్శి, రమణఅప్పారావు, జాజుల రమేష్, తదితరులు మాట్లాడుతూ ఈ ఏడాది సుగర్ ఫ్యాక్టరీ తెరిపించేందుకు పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌పార్టీ నాయకులు, ఏడువాకుల నారాయణరావు, గైపూరి రాజు, భీశెట్టి జగన్, వేగి త్రినాధ్, మున్సిపల్ మాజీచైర్మన్ రాంజీ పాల్గొన్నారు.

## సత్యదేవున్ని దర్శించుకున్న
## బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ లక్ష్మీపతి



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివార్ని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ శ్రీ రంగవజ్జుల.శ్రీ లక్ష్మీపతి గారు కుటుంబ సమేతముగా శ్రీ స్వామివారిని దర్శించారు.ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ సూపరింటెండెంట్ సత్తిబ్బాయి స్వాగతము పలికారు.దర్శనానంతరం వేదపండితులు మహాదాశీర్వాదము అందించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి కామర్స్ చిరంజీవి శానిటరీ ఇన్ స్పెకర్ కోళ్ళ. రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షం లేకుండానే శాసనసభ నిర్వహించడం
## చంద్రబాబు చరిత్రే
### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణ



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎజె.స్టాలిన్

నాతవరం : అసెంబ్లీ చరిత్రలో ప్రతిపక్షం లేకుండా ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలు నిర్వహించడం చంద్రబాబునాయుడుకే దక్కిందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణ ఆరోపించారు. శనివారం సిపిఐ జిల్లా సమితి సభ్యులు షేక్ రజాక్ తండ్రి షేక్ నాగూర్ సంస్మరణ సభకు ఆయన వచ్చారు. నాగూర్ చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ అసెంబ్లీ చరిత్రలో ప్రతిపక్ష నాయకులు లేకుండా శాసనసభ నిర్వహించడం హేయమైన చర్య అన్నారు. శాసనసభలో అధికార, ప్రతిపక్షాలు ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందుతుందన్నారు. ఏకపక్షంగానే శాసను నిర్వహించడం సరైంది కాదన్నారు. పోలవరం ప్రాజెక్టు సకాలంలో పూర్తి అవుతుందా లేదా అనే సందిగ్ధం నెలకొందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిత్రపక్షాలు అయినప్పటికీ ప్రాజెక్టు వివాదంలో ఉండిపోయిందన్నారు. పోలవరం నిర్మాణం, ఇటు రాజధాని నిర్మాణం సకాలంలో పూర్తి చేయలేకపోతున్నారన్నారు. అఖిల పక్షాలతో కలిసి చంద్రబాబునాయుడు కేంద్రంతో ఒత్తిడి తీసుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని రైతులు కోరుతున్నారన్నారు. టీడీపీ వారు టిఆర్ఎస్‌లో కలిస్తే వారు ద్రోహులన్నారు. ఇప్పుడు చంద్రబాబు పార్టీలో కలుస్తున్న వారు ద్రోహులు కారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, మహిళా సమాఖ్య జిల్లా నాయకులు విమల, జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు, డిసిహెచ్. రాజు బాబు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శివలంక కొండలరావు, జిల్లా రైతు సంఘం కార్యదర్శి మేకా సత్య నారాయణ, పట్టణ కార్యదర్శి రుత్తల పెదబుజ్జి, జి.గురుబాబు, అజయ్‌బాబు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# అక్రమ నిల్వ బియ్యం పట్టివేత



విశాఖ క్రైం: నగరంలోని పెదవాల్తేరు లాసన్స్ బే కాలనీ పెదవాల్తేరులో నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం నిర్వహిస్తూ అక్రమంగా నిల్వ ఉంచిన 198 బియ్యం బస్తాలను నగర విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టు కున్నారు.

విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కోటేశ్వరరావు ఆదేశాల మేరకు డిఎస్పీ సీఎం నాయుడు ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ రమేష్, సివిల్ సప్లయి ఆర్ఐ ఈ దాడులు నిర్వహించి పట్టుకున్నారు. నిందితు లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వికలాంగుల చట్టం 2016 అమలు కోసం.. వికలాంగుల గర్జన
## నగరంలో మహా ప్రదర్శన, వందలాది మంది హాజరు



జెండా ఊపి వికలాంగుల మహా ప్రదర్శనను ప్రారంభిస్తున్న విశ్రాంత ఐఎఎస్ అధికారి శర్మ

విశాఖపట్నం : హక్కుల కోసం వికలాంగులు నినదించారు. పోరాటాల ఫలితంగా గత ఏడాది సాధించుకున్న చట్టాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడంపై మరో ఉద్యమానికి దిగారు. వికలాంగుల చట్టం - 2016 అమల్లో చంద్రబాబు సర్కారు జాప్యం ప్రదర్శించడాన్ని నిరసిస్తూ విశాఖ నగరంలోని ఎల్ఐసి బిల్డింగ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) ఆధ్వర్యంలో శనివారం మహా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్య అతిథులు రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఇఎఎస్.శర్మ, ప్రముఖ విద్యావేత్త, డాక్టర్ సోమశేఖర్, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) రాష్ట్ర అధ్యక్షులు కోడూరు అప్పల నాయుడు మాట్లాడారు. కొత్త చట్టం అమల్లోకి వచ్చి ఏడాది గడుస్తున్నా దాని అమలుకు రాష్ట్ర ప్రభుత్వం డ్రాఫ్ట్ రూల్స్‌ను రూపొందించకపోవడం దారుణమన్నారు. ఉద్యోగాల కల్పనలో 4 శాతం, ఇతర రంగాల్లో 5 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి ఉన్నా ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో వికలాంగుల సంక్షేమం దుర్భరంగా తయారైందన్నారు. ఒకే ఇంటికి ఒకే పెన్షన్ విధానాన్ని చంద్రబాబు ప్రభుత్వం తీసుకురావడం మూలంగా వికలాంగులే అత్యధికంగా నష్టపోయారన్నారు. ఒక ఇంట్లోని వృద్ధులకూ, వికలాం గులకూ మధ్య అనారోగ్యకర పోటీని ప్రభుత్వం పెంచిపోషిస్తోందని మండిపడ్డారు. బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌టిఆర్ గృహాలు, పిఎంఎవై పథకాల్లో 5 శాతం గృహాలను వికలాంగులకు కేటాయించాలన్నారు. అర్హులందరికీ త్రీ వీలర్ మోటారు బైకులు, బ్యాటరీ వీల్‌ఛైర్లు, ఇతర ఉపకరణాలను ఉచితంగా అందజేయాలన్నారు. ఈ ఏడాది సెప్టెంబరులో 2600 మోటారు బైకులను ఉచితంగా అందజేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి నానా హడావుడి చేసిందన్నారు. వాటిని పొందడానికి విధించిన నిబంధనలు కంటగింపుగా మారాయని, దీంతో వేలాది మంది వికలాంగులు వాటికి దరఖాస్తులు చేసుకోలేకపోయారని మండిపడ్డారు. ప్రభుత్వ రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయివేటు పరం చేస్తుండటంతో వికలాంగుల పరిస్థితి మరింత దుర్భరంగా మారుతోందన్నారు. ప్రయివేటు రంగంలో ఏ ఒక్క సంస్థా రిజర్వేషన్లు అమలు చేయదు కావున వికలాంగులు తీవ్ర అన్యాయానికి గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. వివాహ ప్రోత్సాహకాలను అందజేయడంలో అలసత్వం తగదన్నారు. ప్రతి ఏటా వికలాంగుల జనాభాకు తగినట్లుగా బడ్జెట్ కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. రైల్వేలో ఇటీవల కాలంలో వికలాంగుల బోగీలను తొలగిస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణ బోగీల్లో వికలాంగులు ఎలా ప్రయాణిస్తారని ప్రశ్నించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిదప మతోన్మాద దాడులు పెరిగాయని, ఫలితంగా పలువురు క్షతగాత్రులై వికలాంగులుగా మారుతున్నారని అన్నారు. అర్హులైన ప్రతి వికలాంగునికీ పింఛను రూ.3000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యా, వైద్య సదుపాయాలను మెరుగుపరచాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి నగర అధ్యక్షులు పాల వెంకయ్య, జిల్లా కార్యదర్శి బుగిడి నూకప్పారావు, వేములవలస మాజీ సర్పంచి కోరాడ అప్పలస్వామి నాయుడు, నాయకులు ప్రభాకర్, జీవన కుమారి, రాజు, గోవింద్ రెడ్డి, మహాలక్ష్మి రెడ్డి, ఆనంద్, రెహమాన్, శివాజీ, సత్యనారాయణ, జాగారపు సత్యం, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## సామాజిక న్యాయానికి టీడీపీ కట్టుబడి ఉంది

బీసీల్లో చేర్చకుండా చంద్రబాబుపై విమర్శలు చేశారన్నారు. రిజర్వేషన్లను కొందరు రాజకీయం చేయడానికే వాడుకున్నారని ఆరోపించారు.

## ఏపీ అసెంబ్లీలో ఆమోదం పొందిన కాపు రిజర్వేషన్ బిల్లు

ప్రవేశపెట్టారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు పలువురు నేతలు ఈ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొని మాట్లాడారు.

ఈ కమిటీ నివేదిక మేరకు కాపులను బీసీల్లో చేర్చాలని నిర్ణయించినట్లు సీఎం తెలిపారు. కాపులు రాజకీయ రిజర్వేషన్లు కోరుకోవడం లేదు. విద్య, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్ కోరుకుంటున్నారని తెలిపారు. కాపులకు రిజర్వేషన్లు కల్పించడం వల్ల బీసీలకు అన్యాయం జరగదని సీఎం భరోసా ఇచ్చారు. కాపుల్లోని ఉపవర్గాలైన కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలను బీసీ (ఎఫ్) కేటగిరీలో చేరుస్తున్నట్లు ప్రకటించారు. వీరికి నాలుగు లేదా ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించవచ్చని మంజునాథ కమిటీ సిఫారసు చేసిందని, తాను 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు సీఎం తెలిపారు.

వాల్మీకి, బోయలను ఎస్టీల జాబితాలో చేర్చుతూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్రానికి పంపిస్తామని చంద్రబాబు తెలిపారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో వాల్మీకి, బోయలు ఎస్టీలుగా ఉన్నారని చెప్పిన సీఎం.. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వారిని ఎస్టీల్లో చేరుస్తాన్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి ఉన్న వాల్మీకి, బోయలు దయనీయమైన స్థితిలో ఉన్నారని చంద్రబాబు తెలిపారు. ఎస్టీలకు ఉండాల్సిన అన్ని అర్హతలు వీరికి ఉన్నాయని సీఎం తెలిపారు.

## కాపులకు న్యాయం జరుగుతుందా?

మాట్లాడుతూ...కాపులను బీసీల్లో చేర్చే చిత్తశుద్ధి బాబులో కనిపించలేదు. కాపులను బీసీల్లో చేర్చే ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో జరగలేదు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో రిజర్వేషన్లు ఇస్తామని బాబు మూడున్నరేళ్లు కాలయాపన చేశారు. కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ఉద్యమానికి దిగటంతో గత్యంతరం లేక 19 నెలల తర్వాత మంజునాథ కమిషన్ వేశారు. కమిషన్ నివేదిక రాకుండానే అసెంబ్లీలో బిల్లు పాస్ చేశారు. శాస్త్రీయత లేని నివేదిక ఆధారంగా బిల్లు పాస్‌చేస్తే... కాపులకు న్యాయం జరుగుతుందా?. అశాస్త్రీయ విధానం ద్వారా రిజర్వేషన్లు ఇస్తే భవిష్యత్‌లో ఇబ్బందులు తప్పవు. తన బాధ్యతను ప్రధాని మోదీ నెత్తిన పెట్టి కాపులను మోసం చేయాలని చంద్రబాబు చూస్తున్నారు.

50 శాతం కంటే ఎక్కువ రిజర్వేషన్లు ఇవ్వాలంటే సమగ్ర అధ్యయనం చేయాలని ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కానీ...చంద్రబాబు సర్కార్ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. మంజునాథ నివేదిక రాకుండానే తీర్మానం పేరుతో కాపులను మోసం చేయాలని చూస్తున్నారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇంత తొందరపాటు ఎందుకు?.శాస్త్రీయంగా నివేదిక వచ్చిన తర్వాత బిల్లు పాస్ చేయొచ్చు కదా?. ఏ లెక్క ప్రకారం అయిదు శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. శాస్త్రీయ పద్ధతి లేకుండా మోసపూరితంగా వ్యవహరించడం దురదృష్టకరం. హడావుడిగా నిర్ణయాలు తీసుకుంటే కోర్టులు జోక్యం చేసుకుని కొట్టివేసే ప్రమాదం ఉంది. కోట్ల విజయభాస్కరరెడ్డి హయంలోనూ అదే జరిగింది. ప్రస్తుతం చంద్రబాబు చేస్తున్నది కూడా అలాంటి దుర్మార్గపు చర్యే. ఇప్పటికైనా పునరాలోచించి మంజునాథ కమిషన్ నివేదిక బహిర్గతం చేయండి. లేకుంటే చంద్రబాబును కాపులు క్షమించరు.

ప్రభుత్వానికి మంజునాథ్ కమిషన్ రిపోర్టు చేసిన దాఖలాలు లేవు. మంజునాథ కమిషన్ నివేదిక ఎందుకు వెలుగులోకి రాలేదు. మెజార్టీ సభ్యులు ఇచ్చిన ప్రతిపాదననే పరిగణనలోకి తీసుకున్నారు. మంజునాథ కమిషన్ నివేదికను అసెంబ్లీలో ఎందుకు చర్చించలేదు?. అసెంబ్లీలో హడావుడిగా తీర్మానం చేసి... కాపులంతా సంతోషంగా ఉన్నారనే భ్రమను చంద్రబాబు సర్కార్ చేస్తోంది. మంజునాథ్ కమిషన్ తీర్మానాలను చర్చించకుండా బిల్లును అసెంబ్లీలో ఆమోదించారు. కాపులకు 5శాతం రిజర్వేషన్ బిల్లును సభలో తీర్మానం చేసి, కేంద్రం నెత్తిన పడేసే యత్నం చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్ట్ మీద నీలినీడలు మిమ్మల్ని భయపెడుతున్నాయి. ఆ దృష్టిని మరల్చేందుకే మంజునాథ కమిషన్ రిపోర్టును తెరమీదకి తెచ్చారు. మరోసారి కాపులను మోసం చేసే యత్నం చంద్రబాబు చేస్తున్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేతులు దులుపుకుని ఓట్ల కోసం చంద్రబాబు చేసిన యత్నమే ఇది. అని మండిపడ్డారు.

## లక్షద్వీప్‌లో 'ఓఖీ' బీభత్సం

స ృష్టించింది. భారీ వర్షాల వల్ల జనజీవనం స్తంభించిపోయింది. శనివారం ఉదయం వరకూ అక్కడి పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదని అధికారులు తెలిపారు. ఎటు చూసినా మోకాలి లోతు నీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పలు ప్రాంతాలు ఇంకా అంధకారంలోనే ఉండిపోయాయి.

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో నేవీ, ఎయిర్‌ఫోర్స్, తీర ప్రాంత సిబ్బంది సహాయకచర్యలు చేపట్టారు. ఇప్పటివరకు కేరళలో సముద్రంలో చిక్కుకున్న 155 మంది జాలర్లను సహాయకసిబ్బంది రక్షించారు. వర్షాల వల్ల తమిళనాడు, కేరళలో 13 మంది ప్రాణాలు కోల్పోయారు.

## బిజినెస్ ఈవెంట్ అద్భుతం

దేశాల నుంచి 1500 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమెరికా ప్రతినిధుల బృందానికి ట్రంప్ కుమార్తె ఇవాంక ప్రాతినిధ్యం వహించారు. ఈ నేపథ్యంలోనే ఇవాళ ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడికి ఫోన్ చేసి ముచ్చటించినట్లు సమాచారం. జీఈఎస్ సక్సెస్ కావడం పట్ల ఇరువురూ సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా జీఈఎస్‌పై అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి హీథర్ నౌర్ట్ మాట్లాడుతూ... మూడు రోజుల మెగా బిజినెస్ ఈవెంట్ అద్భుతంగా విజయవంతమైందని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ అంతరించిపోవడం ఖాయం

అన్నారు. గుజరాత్‌ను అభివృద్ధి చేయడంలో భాజపా కీలక పాత్ర పోషించిదని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. పదేళ్ల క్రితం నాటి ప్రభుత్వం ప్రజలెన్నడూ చూడనంత అవినీతికి పాల్పడింది. నాయకత్వం లేని ప్రభుత్వం అది. ప్రధాని ఉన్నప్పటికీ.. ఆయన కార్యాలయంలో మాత్రమే ప్రధాని.. అధికారంలో మాత్రం కాదు అని పరోక్షంగా మన్మోహన్‌సింగ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ తీసుకొస్తున్న ఆర్థిక సంస్కరణలను ఆయన ప్రశంసించారు. శుక్రవారం వెలువడిన యూపీ స్థానిక ఎన్నికల్లో భాజపా విజయం సాధించడం పట్ల బీఎస్పీ అధినేత్రి మాయావతి చేసిన వ్యాఖ్యలను జైట్లీ తిప్పికొట్టారు. ఓడిపోయిన వాళ్లు అందుకు కారణాలను వెతుక్కుంటున్నారని విమర్శించారు.

## బీసీలకు అన్యాయం చేయం

ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్నారు. వాల్మీకులు, బోయల జీవన విధానం, వెనుకబాటుతనం ఆధారంగా... ఎస్టీల్లో చేర్చడం మంచిదని అభిప్రాయపడుతున్నామని చంద్రబాబు తెలిపారు. ఎన్నో రాష్ట్రాల్లో వాల్మీకి, బోయలు ఎస్టీ జాబితాలో ఉన్నారని, దశాబ్దాల డిమాండ్‌కు మద్దతు ప్రకటిస్తున్నామని చంద్రబాబు చెప్పారు.

***బీసీల ప్రయోజనాలకు నష్టం జరగదు***

ఆంధ్రప్రదేశ్‌లో కాపులకు 5శాతం రిజర్వేషన్లు కల్పించడం వల్ల బీసీల ప్రయోజనాలు దెబ్బతినవని ఏపీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి స్పష్టంచేశారు. ప్రస్తుతం బీసీలకు ఉన్న రిజర్వేషన్ శాతంలో ఏమాత్రం మార్పు ఉండదన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో కాపులను బీసీల్లో చేర్చే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టి ఆమోదించిన విషయం తెలిసిందే. షెడ్యూల్-9లో కాపులకు అదనంగా 5శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నామన్నారు. ఈ కాపు రిజర్వేషన్ విద్య, ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలకే మాత్రమే పరిమితమవుతుందని తెలిపారు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని తాను స్వాగతిస్తున్నట్టు కేఈ మీడియాతో అన్నారు.

# విద్యుత్తు కోతలు విధించం

బెంగళూరు : రాష్ట్రంలోని థర్మల్ కేంద్రాల్లో బొగ్గు కొరత ఉన్నా విద్యుత్తు కోత (లోడ్ షెడ్డింగ్)లు విధించబోమని ఇంధన వనరుల శాఖ మంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత కెంగల్ హను మంతయ్య 37వ వర్థంతి సందర్భంగా శుక్రవారం ఇక్కడ విధానసౌధ ముందు ఉన్న కెంగెల్ హనుమంతయ్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శివ కుమార్ విలేఖరులతో మాట్లాడారు. అంత ర్జాతీయ స్థాయిలో బొగ్గు కొనుగోలు ప్రయత్నాలు ప్రారంభించామని తెలిపారు. ఈ నెల 6 నుంచి 8 వరకు దిల్లీలో ఇంధన వనరుల శాఖ మంత్రుల సమావేశం జరుగు తుందని, అక్కడ బొగ్గు కొరతను ప్రస్తావించ నున్నట్లు తెలియజేశారు. మహారాష్ట్ర నుంచి బొగ్గు సరఫరాకు ప్రయత్నించగా కేంద్ర ప్రభు త్వం అడ్డుకుందని ఆరోపించారు. ఇది వూహించ లేని పరిణామమని మంత్రి పేర్కొన్నారు. ఇన్ని సమస్యలు చుట్టుముట్టినా విద్యుత్తు కోత విధించబోమని భరోసా ఇచ్చారు. యూపీసీఎల్ నుంచి తక్కువ ధరకు విద్యుత్తు కొనుగోలుకు ప్రయత్నిం చామన్నారు. విద్యుత్తు విషయంలో తాము ఎలాంటి రాజకీయాలకు పాల్పడటం లేదని శివకుమార్ స్పష్టం చేశారు. భాజపా అధ్యక్షుడు యడ్యూరప్ప ప్రత్యేక కారిడార్‌ను ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం అధ్వర్యంలో ఉన్న విద్యుదుత్పాదన కేంద్రదాల నుంచి యూనిట్ రూ.2.50 పైసలకు ఇప్పిస్తే ప్రభుత్వం ఆయనకు ఘనస్వాగతం పలుకుతుందని మంత్రి అన్నారు.

# ఎన్నికలు వాటి తీరు తెన్నులపై విద్యార్థులకు క్విజ్ పోటీలు



విశాఖపట్నం: ఎన్నికల కమిషన్ నిర్వ హిస్తున్న ఎన్నికలు వాటి తీరు తెన్నులపై 9వతరగతి నుండి 12వ తరగతి వరకు చదువుచున్న విద్యార్థిని, విద్యార్థులకు జాతీయ స్థాయి క్విజ్ పోటీల కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం డా.వి.ఎస్.కృష్ణా కళాశాలలో జిల్లాస్థాయి క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఒ మాట్లాడుతూ గత నెలలో జిల్లా వ్యాప్తంగా గల 15 నియోజకవర్గాలలో గల మండలాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన పాఠశాల స్థాయి నుండి ఇద్దరిని, కళాశాలస్థాయి నుండి ఇద్దరు చొప్పున 30 ప్లస్ మొత్తం 60 మందికి జిల్లాస్థాయి పోటీలను శనివారం నిర్వహించడం జరిగిందని, వీరిలో గెలుపొందిన 2ప్లస్ 2 మొత్తం 4గురిని ఎంపిక చేసి జనవరిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తహశీల్దార్ నాగభూషణం, ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఒటి.నగేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పూసపాటి విజయరామ గజపతిరాజు నగర్ వాసులకు బాసటగా ఏసిపి



భీమునిపట్నం: భీమిలిజోన్ లో గల 23 వార్డు పూసపాటి విజయరామ గజపతిరాజు నగర్ లో సుమారు 50 సంవత్సరాల నుండి సుమారు 140 కుటుంబాలు జీవిస్తున్నారు . టి ఎస్ నెం 162 సుమారు పది వేల చదరపు గజముల స్థలములో పాకలు వేసుకొని జీవనం సాగిస్తున్న వారికీ బాసట గా ఆంధ్ర చైతన్య పార్టీ వుంటుందని .పార్టీ ఫౌండర్ కంటుబుక్త రామానాయుడు,ఆపార్టీ అద్యక్షురాలు కె ,సునీత అన్నారు . కంటుబుక్త రామానాయుడు మాటలాడుతూ పూసపాటి విజయరామ గజపతిరాజు నగర్ కాలని పై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక్కడ వున్న సామాజిక భవనం వద్ద సమావేశం జరిగింది..ఈ సమావేశానికి కాలని వాసులు,టి.డి.పి నాయుకులు, అప్పికొండ. అప్పల నాయుడు, కనకల.అప్పలనాయుడు తదితరులు పాలుగున్నారు. 23 వార్డు అప్పికొండవీధి పూసపాటి విజయరామ గజపతిరాజు నగర్ టి ఎస్ నెం 162 సుమారు పది వేల చదరపు గజముల స్థలములో పూరి పాకలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు యున్నా రని, గత ప్రభుత్వం లో కాలని వాసులకు ఇందిరమ్మ పధకం లోనులు తీసుకొని పక్కా గృహాలు నిర్మించు కున్నారని . ఈకోలనీలో ఉంటున్నవారంతా సుమారు 50 సంవత్సరాల నుండి 140 కుటుంబాలు పూరి గుడిసెల్లోనే జివిస్తున్నారని, కొంతమంది గుండాలు వచ్చి కాలనీ వాసులను మేము 2014 లో రిజిస్ట్రేషన్ చేసుకున్నామని మమల్ని రోజు బెదిరిస్తున్నారని కాలని వాసులు చెప్పారు.అయినా వీరు ప్రభుత్వం ను, న్యాయస్థానాన్ని, మోసం చేసి 2014 లో ఖాళీ స్థలం గా రిజిస్ట్రేషన్ ఎలా చేసారని దీనిపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

రోజు కూలిపనులు చేసుకొని ఇల్లు కట్టుకొని జీవనం సాగిస్తూన్న వారిని ఖాళీ చేసి వెళ్ళ మని బెదిరిం చడం ఏమిటి అని అన్నారు, వెంటనే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు, అప్పికొండ నూకరాజు, అప్పికొండ నర సింగరావు,ఆంధ్రచైతన్య పార్టీ నాయ కులు శ్రీనివాసరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా మహమ్మద్ ప్రవక్త జయంతి వేడుక





గాజువాక: ముస్లిం ప్రవక్త సల్లెల్లాహు అలేహివసల్లం( మహమ్మద్ ప్రవక్త) జయంతి వేడుకను గాజువాక ముస్లింసోదరుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని శాంతి యాత్రను నిర్వహించారు. జీవీయంసీ 63వ వార్డు అజిమాబాద్ సున్నీ జమా మసీదు నుంచి ఆజిమా వీధుల్లో తిరుగుతూ కణితి రోడ్డు మీదుగా పాత గాజువాక చేరుకొని అక్కడ నుంచి బి.సి రోడ్డు వద్ద గల బాబా సయ్యద్ మదీనాషా జెలియా దర్గా వద్దకు చేరుకుంది. దర్గా వద్ద ఫాతేహా (ఆరాధన) నిర్వహించారు. అనంతరం ఈద్గా మైదానంలో జెండాను ఎగుర వేసారు. ఈ సందర్భంగా ఆజిమాబాద్ సున్ని జమా మసీదు కార్యదర్శి, 63వ వార్డు మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త సమస్త మానవ జాతికి మార్గదర్శిగా దైవాన్ని నియమించారని, ప్రవక్తగా ఖలీఫా బోధనలు సర్వమాన సమానత్వము, ఐక్యత సోదరభావము, కర్తవ్యాలను వివరించారు. మత సామరస్యాయానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆజిమాబాద్ సున్ని జమామసీదు అధ్యక్షులు అబ్దుల్ అజీమ్, ఇషాక్, బాషా, ఇక్బల్, గౌసిమామసీద్, యూత్ కమిటీ, అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి శ్రీచక్రనవావర్నార్చన



విశాఖపట్నం: శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మార్గశిరమాసోత్సవముల సందర్భంగా శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అమ్మవారికి శ్రీ చక్రనవవర్నార్చన, లక్ష్మీ హోమం, వేదపారాయణ, సప్తశతీ పారాయణ, మహా విద్యా పారాయణ నిర్వహించుట జరిగింది.

ప్రతిరోజు నిర్వహించు అన్నప్రసాద వితరణకు శనివారం మూడువేలమంది భక్తులు హాజరై నారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణాధికారిణి ఎస్.జె.మాధవి, పి.రామారావు, ఎస్.సూర్యకుమారి, పి.శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింహగిరీశునికి ఏకాంత సేవలు కాకుండా బహిరంగ సేవలు చేస్తే మేలు



సింహాచలం : సింహగిరిపై కొలువై ఉన్న వరాహాలక్ష్మీనరసింహ స్వామివారి సన్నిధిలో వార, పక్ష, మాసోత్సవాలు ఏకాంతంగా కాకుండా బహిరంగంగా జరిపిస్తే దేవాలయానికి భక్తులతోపాటు ఆదాయం కుడా మరింత పెరిగే అవకాశం ఉంటోందని భక్తులు, స్థానికులు అంటున్నారు . దేవాలయంలో జరిగే ఉత్సవాలు ముడురకాలు వారోత్సవాలు, పక్షోత్సవాలు, మాసోత్సవాలు . వారోత్సవాలు ప్రతి గురువారం ప్రధాన పిరాట్టమార్లు సింహావల్లి తాయారు అమ్మ వార్లకు అభిషేకం జరుగుతుంది . శుక్రవారం ఆండాళ్ (గోదాదేవి) అమ్మవార్లకు చక్కెరపొంగలి, బూరెలు , దద్దోజనం ప్రసాదాల నైవేద్యంతో అభిషేకం జరుగు తుంది. ప్రస్తుతం పై రెండు ఉత్సవాలు ఆరా ధన సమయంలో ఏ కాంతంగ జరుగుతున్నాయి. పక్షోత్సవం (బహుళ, శుద్ద) ఏకాదశినాడు (శయన మందిరంలో) మండపంలో కొలువైఉన్న మదన గోపాలస్వామి వారికి అప్పాలు , శీర నైవేద్యంతో అభి షేకం జరుగుతుంది. మాసోత్సవం ప్రతి నెల పౌర్ణమి నాడు ఉత్సవమూర్తులకు అష్టోత్తర శత కలశాభి షేకం, సాయంత్రం గ్రామ గరుడసేవ (తిరువీధి) నాలుగు హారాలు ( పులిహోర , దద్దోజనం, పొంగలి, చక్కెరపొంగలి) నైవేద్యంతో జరుగుతున్నాయి. వార , పక్ష , మాస ఉత్సవాలు ఉదయం గం.7 నుండి 9 వరకు బెడామండపం హంసమూల ఆర్జితం , అభిషేకం పేరుతో భక్తులకు, దాతలకు కనీస ప్రవేశ రుసుముతో బహిరంగంగా ఉత్సవాలు జరిపితే దేవస్థానం పేరు మరింత అభివృద్ధి చెందుతుందని అదేవిదంగా ఆర్జితం , అభిషేకం సేవల్లో పాల్గొన్న ఆయా భక్తులకు ఒక లడ్డు, స్వామివారి నైవేద్యం ప్రసాదంగా ఇస్తే వారు ఎంతో సంతోషిస్తారని భక్తులు, స్థానికులు అంటున్నారు. అయితే దీనిపై కొందరు వైదిక పెద్దలకు వివరణ కోరగా మా పెరుమాళ్ళకు, దేవస్థానంకు పేరువస్తే మాకు మంచిదే అన్నారు. కాని స్వామివారి దూపదీప, నైవేద్యాలకు మొత్తం 30 మంది సిబ్బంది అవసరం ఉంటుంది. ప్రస్తుతం దూపదీప, నైవేద్యాలకు ఉన్న సిబ్బంది 24 మందిలో 4గురు సీతారామ స్వామివారి ఆలయం, వేంకటేశ్వరస్వామీ ఆలయం, మాధవస్వామి ఆలయం మొదలగు దేవాలయాలకు పంపించటం జరిగింది. ఉన్న సిబ్బంది 20మంది మాత్రమే వీరిలో అడపా దడపా సెలవులు పెట్టటం జరుగుతున్నాయి. ఈ విషయమై పలుమార్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ అనేక మంత్రులతో పాటు ఆ శాఖ ఉన్నతాధి కారులైన ప్రధాన కార్య దర్శులకు, కమిషనర్లకు విన్నపాలు చేయటం జరుగుతోంది కాని ఆచరణ శూన్యం అని మనోవేదన చెందుతున్నారు. దీనిపై కార్యనిర్వాహణాధికారి వారు సరైన నిర్ణయం తీసుకుని ప్రధాన అధికారులకు సమస్యను వివరించి స్వామివారికి మేలు చేస్తే బాగుంతోందని వైదిక పెద్దలు, భక్తులు , స్థానికులు కోరుకుంటున్నారు.

# కాపులకు రిజర్వేషన్ కేటాయించడం అభినందనీయం

## జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు గవర అప్పారావు

సబ్బవరం: రాష్ట్ర ప్రభుత్వం కాపులకు రిజర్వేషన్ 5శాతం కేటాయించడం పట్ల విశాఖ జిల్లాలో హర్షం వ్యక్తమవుతుంది. జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు గవర అప్పారావు, సబ్బవరం మండల తూర్పు కాపు సంఘం అధ్యక్షుడు మోపాడ గంగరాజు, సబ్బవరంలో శనివారం విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నారా చంద్రబాబు నేతృత్వంలో మంత్రివర్గం 5శాతం కాపులకు రిజర్వేషన్ కల్పించడం పట్ల తమ ఆనందాన్ని, హర్షాన్ని వ్యక్తం చేశారు. జిల్లా మంత్రులు గంటా శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జి మంత్రి చినరాజప్ప, ఎంపీ అవంతి శ్రీనివాసరావు, జిల్లా టీడీపీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణలకు తమ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో మరియు మండలంలో ఉన్న కాపులందరూ టీడీపీ పార్టీకి మన ముఖ్యమంత్రి వెన్నంటే వుంటామని తెలిపారు. రానున్న ఎన్నికలలో టీడీపీ పార్టీ విజయానికి కృషి చేయాలని కాపులను కోరారు.



విలేకర్లతో మాట్లాడుతున్న గవర అప్పారావు

### ఈ నెల 30వ తేది నుండి జనవరి 1 వరకు

# మాధవధార జివిఎంసి ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవాలు



నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సనపల బంగారురాజు

మాధవధార : మాధవధార జివిఎంసి ఉన్నత పాఠశాల స్వర్ణోత్సావాలు ఈ నెల 30వ తేది నుండి జనవరి 1వ తేది వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు స్వర్ణోత్సవ కమిటి చైర్మన్ సనపల బంగారురాజు తెలిపారు. మాధవధార కుంచమాంబ అలయం అవరణలో నూతన కార్యాలయాన్ని శనివారం ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణోత్సవాలు కార్యక్రమాన్ని పరివేక్షిం చడానికి ఈ కార్యాలయం ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యా ర్ధులు దిగ్విజయంగా జరపాలని కోరారు. 3 రోజుల పాటు వివిద కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వివిద సంస్కృతిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిదంగా పూర్వవిద్యార్థులు తాను చదువుకున్న పాఠశాలను అభివృద్ది చేసేందుకు కృషి చేయ్యాలని కోరారు. 50 యేళ్ళ స్వర్ణత్సావాలను జరుపు కోవడం తమకు ఎంతో అనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి కన్వీనర్ సనపల చంద్రమౌళి, వర్కింగ్ ప్రెసిడెంట్ సనపల పాండురంగారావు, అధ్యక్షులు వావిలపల్లి వెంకటరావు, కార్యదర్శి సనపల సురేష్, కోశాధికారి పి.నళిని, సనపల ప్రసన్నకుమార్, అధిక సంఖ్యలో పూర్వవిద్యార్ధులు పాల్గొన్నారు.

# చంద్రన్న బీమా పరిహారం అందచేత

భీమునిపట్నం : భీమిలి ఎగువపేట 21 వార్డులో చంద్రన్న భీమా పంపిణీ వాసుపల్లి గాయత్రీ గతం లో ఆటో ప్రమాదంలో మృతి చెందింది. ఆమె తల్లి వాసుపల్లి సత్యవతికి చంద్రన్న బీమా 4,27, 500 రూపాయలు భీమిలి ఇన్ చార్జ్ చిక్కాల విజయ బాబు, పట్టణ టి.డి.పి. అధ్యక్షులు గంటా. నూక రాజులు అందించారు. ఈ కార్యక్రమం లో పైడితల్లి, ఎల్లయ్యమ్మ, మట్టా. దాసు,దేవి, వాసుపల్లి .గరగయ్య, ఎం.సంజీవ్ కుమార్, కె.అప్పన్న, ఎస్.సూర్య నారాయణ, చంద్రన్న భీమా మిత్ర పోతిన, వెంకట లక్ష్మి వార్డు సభ్యులు తది తరులు పాల్గొన్నారు.



# సుజాతనగర్ సి2 జోన్‌లో 10 కోట్లు విలువ చేసే భూమి కబ్జాకు స్కెచ్

## ప్రభుత్వ స్దలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు



పెందుర్తి : రియల్ ఏస్టేట్ వ్యాపారులు తమ జీరాయితీ భూములతో కలిసి ఉన్నా ప్రభుత్వ స్దలాన్ని కబ్జా చేసేందుకు గాను గెడ్డలను పూర్తి స్దాయిలో పుడ్చేసి, 10 కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్దలాన్ని కబ్జా చేసేందుకు స్కెచ్ రడీ చేశారు. పెందుర్తి మండలం, జి.వి.ఎం.సి 70 వార్డు పరిదిలో చినముషిడివాడ దరి సుజాత నగర్ సి2 జోన్‌లో కోట్లాది రూపాయులు విలువ చేసే వందలాది ఏకరాల ప్రభుత్వ స్దలం ఉంది. ఈ భూమికి అనుకోని కొంత జీరాయితీ భూమి కూడ వీలనమైఉంది. ఈ ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసేందుకు రీయల్ ఏస్టేట్ వ్యాపారుల కన్ను పడింది. ఇంకే ముందు పొక్లేనర్‌లతో ప్రభుత్వ స్దలాన్ని చదును చేసేసి, ఈ స్దలానికి ఆనుకోని ఉన్నా గెడ్డలను సైతం పూడ్చేయ్యడానికి ప్రయత్నించారు.

ఈ విషయాన్ని అలస్యంగా గుర్తించిన పెందుర్తి రెవెన్యూ వి.ఆర్,ఓ రమేష్; సర్వేయర్ రమణ ఇతర రెవెన్యూ సిబ్బంది ఈ భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ భూమికి ఆనుకోని త్వరలో ప్రభు త్వం హౌసింగ్ ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో కబ్జా దారులు ఈ ప్రభుత్వ భూమిని ఏలాగైన సరే దక్కించుకోవడానికి ప్రయత్నలు ముమ్మరం చేశారు.

# ఆనందోత్సవంలో కాపు సామాజిక వర్గం



సింథియా: కాపులను బిసీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో తెదేపా ప్రభుత్వం చేసిన తీర్మానంపై పారిశ్రామిక ప్రాంతంలోని కాపు సామాజిక వర్గం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 45,46, 47,48,49 వార్డులోని కాపు సామాజిక వర్గం( తెదేపా శ్రేణులు) మిఠాయిలను పంచుకొని సంబరాలను జరుపుకున్నారు. శనివారం జీవీయంసీ 47వ వార్డు సైనిక కాలనీలోని సామాజిక భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బారీ కేక్‌ను కట్ చేసి తెదేపా జాతీయ అధ్యక్షులు, ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలను తెలిపారు. ఈ సందర్భంగా కాపునాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు నాయుడు అమలు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. కాపులను బీసీ 'ఎఫ్' కేటగిరిలో 5శాతం చేర్చనున్నట్లు ప్రకటించడం హర్షించదగ్గ విషయ మన్నారు. ఈ తీర్మానానికి కృషి చేసిన కాపు యం.పిలు, ఎమ్మెల్యేలకు ఇతర నాయకులకు కృతజ్ఞతలను తెలిపారు. రిజర్వేషన్ వలన కాపులకు ఉద్యోగ, విద్యలలో అవకాశం కల్గుతుందని అన్నారు. ఎన్నో ఏళ్ళుగా కాపులను బీసీలో చేర్చాలన్న డిమాండ్‌ను తెదేపా ప్రభుత్వం మద్దతు పలికి అసెంబ్లీలో తీర్మానం పెట్టడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా జిల్లా నాయకులు శీరం పైడిరాజు, కాపు నాయ కులు పొట్టి మూర్తి, రేవళ్ళ సత్యన్నారాయణ, సంఘంరెడ్డి అమరావతి, మజ్జి శ్యామల, కుమారి, మంజు, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## నిర్దిష్ట చర్యలతో మహిళాభివృద్ధి

మహిళలు కూడా పురుషులతో సమానమేనని, ఎక్కడ మహిళలు పూజింపబడతారో అక్కడ దేవతలుంటారని, సూక్తులు, నినాదాల వరకే పరిమితమైన సమాజంలో ఇప్పటి వరకు పరివర్తన చోటు చేసుకోలేదు. కానీ తెలంగాణ ప్రభుత్వం క్రియాశీలంగా వ్యవహరిస్తూ మహిళల అభివృద్ధి కోసం నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటున్నది. సామాజిక వర్గాలవారిగా అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ సమతుల అభివృద్ధి సాగించడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నది. హైదరాబాద్ సరికొత్త సిలికాన్ వ్యాలీ. అటువంటి ఇంద్రజాల శక్తి హైదరాబాద్‌కే ఉన్నది- ప్రపంచ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల సదస్సును దిగ్విజయంగా జరిపిన తరువాత నీతి ఆయోగ్ సీఈవో అమితాబ్ కాంత్ ఇచ్చిన ప్రశంస ఇది! హైదరాబాద్ మహానగరంలో అత్యంత సమర్థవంతంగా ఈ సదస్సును నిర్వహించిన తీరుకు అమితాబ్ కాంత్ మాత్రమే కాదు, ప్రపంచం నలుమూలల నుంచి విచ్చేసిన మహామహులంతా సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. కలిసొచ్చే కాలానికి నడిచొచ్చిన కొడుకు అన్నట్టు- 21వ శతాబ్దపు ఆర్థిక శక్తిగా అవతరిస్తున్న తరుణంలో భారత్‌కు తెలంగాణ రాష్ట్రమే ముందుండి దారి చూపుతుందని హైదరాబాద్ సదస్సును తిలకించిన వారు భావించక తప్పని పరిస్థితి ఏర్పడ్డది. మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడమే ప్రధానాంశంగా ఈ సదస్సు సాగిన నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం కూడా తదనుగుణమైన చర్యలను తీసుకోవడం హర్షణీయం. టీ- హబ్ మాదిరిగానే మహిళా పారిశ్రామికవేత్తలకు తోడ్పడటానికి విమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ హబ్ (వి హబ్)ను ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రకటించడం అభినందనీయం. మహిళా ఔత్సాహిక పారిశ్రామికులను చేయూత అందించడానికి పదిహేను కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి వివరించారు. ఈ నిధి నుంచి పారిశ్రామికవేత్తలకు 25 లక్షల నుంచి కోటి రూపాయల వరకు నిధులు అందించవచ్చు. ప్రభుత్వ కొనుగోళ్ళలో ఇరువై శాతం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల నుంచి ఉండాలనే నిబంధన ఇప్పటికే ఉన్నది. ఇందులో నాలుగోవంతు మహిళా పారిశ్రామికవేత్తలకు కేటాయిస్తున్నట్టు మంత్రి వెల్లడించడాన్ని బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎంత స్పష్టంగా ఉన్నదో తెలుస్తున్నది. ప్రపంచ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల సదస్సు ఈ సారి మహిళలను ప్రోత్సహించడంపైనే కేంద్రీకరించింది. ఈ సదస్సు మహిళలకు ప్రాధాన్యం, అందరికి సౌభాగ్యం నినాదాన్ని చేపట్టింది. వివిధ దేశాల నుంచి పదిహేను వందల మంది ఔత్సాహికులు, పెట్టుబడిదారులు హాజరైతే వారిలో సగానికి పైగా మహిళా ప్రతినిధులే. పది దేశాల నుంచి మొత్తం మహిళా ప్రతినిధులే హాజరయ్యారు. మూడోవంతు మహిళలు ముప్పై ఏండ్ల లోపు వారే కావడాన్ని బట్టి రాబోయేతరాల్లో ఉన్న ఉత్సాహం తెలుస్తున్నది. నీతి ఆయోగ్ కూడా మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి నిర్దిష్ట పథకాన్ని రూపొందిస్తామని ప్రకటించింది. అయితే కుటుంబంలో, సమాజంలో మహిళా సమానత్వమే ఆశించిన స్థాయిలో సాధ్యం కావడం లేదు. పారిశ్రామిక రంగంలో ముందడుగు వేయ డం అంత సులభం కాదు. ప్రపంచ వ్యాప్తంగా మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల విషయమై జరిగిన అధ్యయనాలలో ఇందుకు అవాంతరాలు ఎంతగా ఉంటాయో వెల్లడైంది. మహిళలకు కుటుంబాల ఆమోదం, సామాజిక మద్దతు తక్కువగా ఉంటుంది. బ్యాంకులు రుణాలివ్వడానికి సంకోచిస్తాయి. వారసత్వంగా పరిశ్రమాధిపతులుగా మారడం వేరు. కానీ ఔత్సాహిక పారిశ్రామికులుగా ఎదగడం ఎదురీతగా చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన వి-హబ్ మహిళలకు ఎంతో ఉపయుక్తమైనది. వ్యక్తిగత ఆసక్తికి వ్యవస్థాగత మద్దతు లభించినప్పుడే మార్పు సాధ్యపడుతుంది. మహిళలు కూడా పురుషులతో సమానమేనని, ఎక్కడ మహిళలు పూజింపబడతారో అక్కడ దేవతలుంటారని, సూక్తులు, నినాదాల వరకే పరిమితమైన సమాజంలో ఇప్పటి వరకు పరివర్తన చోటు చేసుకోలేదు. కానీ తెలంగాణ ప్రభుత్వం క్రియాశీలంగా వ్యవహరిస్తూ మహిళల అభివృద్ధి కోసం నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటున్నది. సామాజిక వర్గాలవారిగా అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ సమతుల అభివృద్ధి సాగించడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నది. దళితులు, గిరిజనుల ఉప ప్రణాళికలను పకడ్బందిగా అమలు చేయడం ఇందులో భాగమే. మహిళలు ధైర్యంగా బయటకు రావడానికి భద్రత ఉండాలె. విద్యాభివృద్ధి జరుగాలె. వేధింపులను అరికట్టడానికి షీ టీమ్స్ పెట్టడం మొదలుకొని గురుకులాలు నెలకొల్పడం వరకు రాష్ట్ర ప్రభుత్వం మహిళల పురోగతికి అనేక చర్యలు తీసుకుంటున్నది.

## శ్రీనివాస్ కూచిభొట్ల హత్య కేసులో కొత్త ట్విస్ట్



వాషింగ్టన్ : అమెరికాలో దారుణంగా హత్యకు గురైన ఇండియన్ టెకీ కూచిభొట్ల శ్రీనివాస్ హత్యకేసులో మరో పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆడం పూరింటన్ తాను నిరాపరాధినంటూ ఓ పిటిషన్ దాఖలు చేశాడు. అయితే ఫెడరల్ ప్రాసెక్యూటర్ మాత్రం పురింటన్ కావాలనే శ్రీనివాస్, అలోక్ మదాసానిలను లక్ష్యంగా చేసుకునే దాడికి పాల్పడ్డాడని తెలిపారు. 24 ఏళ్ల అమెరికన్ ఇయాన్ గ్రిల్లాట్ కూడా ఘటనలో తీవ్ర గాయాలపాలయ్యాడని చెప్పారు. ఈ మేరకు తొలివాదనలు జరగగా.. తదుపరి విచారణను వచ్చే ఏడాది మే నెలకు వాయిదా వేశారు. సాక్ష్యాలు బలంగా ఉండటంతో అతనికి శిక్ష పడటం ఖాయంగానే కనిపిస్తోంది. అమెరికా నేవీ మాజీ ఉద్యోగి ఆడమ్ పురింటన్ (51) క్నాస్ సిటీ బార్‌లో కూచిబొట్ల శ్రీనివాస్ ను కాల్చి చంపటంతోపాటు మరో ఇద్దరినీ తీవ్రంగా గాయపరిచాడు. జాత్యాంహ్కార దాడి, మార్ణాయుధాలు క్లిగి ఉండటం అనే అభియోగాలు పురింట‌న్‌పై న్మోదు అయ్యాయి. ఈ ఫిబ్రవరిలో జరిగిన ఈ కాల్పుల జాతి విద్వ దాడిగా విచార్ణ చేపట్టినట్లు అమెరికా న్యాయశాఖ ప్రకటించింది కూడా. గన్‌తో కాల్పులు జ్రిపే ముందు మీ దేశానికి వెళ్లిపోవాలంటూ పురింట్న్ అరుపులు పెట్టిన్టు సాక్ష్యులు తెలిపారు. అభియోగాలు రుజువై దోషిగా తేలితే పురింటన్‌కు ఉరిశిక్ష లేదా జీవితఖైదు పడే అవకాశం ఉంది.

## ఒబామాకు నటి ప్రత్యేక కానుక



భారత దేశ పర్యటనలో ఉన్న అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాకు నటి పూనమ్ కౌర్ ప్రత్యేక కానుక ఇచ్చారు. పర్యటనలో భాగంగా ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇదే కార్యక్రమానికి వెళ్లిన పూనమ్, ఒబామాను కలిశారు. ఈ సందర్భంగా పూనమ్ చేనేత వస్త్రాలను ఒబామాకు బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలను పూనమ్ ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు.

తన జీవితంలో మర్చిపోలేని సంఘటన అని.. తాను ఆదర్శంగా భావించే వ్యక్తి బ్రాక్ ఒబామా అని తెలిపింది. ఆయనకు చేనేత వస్త్రాలు కానుకగా ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. కాగా పూనమ్ కౌర్‌ను ఆంధ్రప్రదేశ్ చేనేత ప్రచార కర్తగా నియమించినట్టు ఇటీంల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన విషయం తెలిసిందే.

## నేను దివ్యాంగుడినే : రాజశేఖర్



హైదరాబాద్ : నగరంలోని నెక్లెస్ రోడ్‌లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల నడక చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ, మంత్రులు ఈటెల రాజేందర్, మహేందర్‌రెడ్డి, భాజపా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, సినీనటులు జీవిత, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. రూ.33 కోట్ల బడ్జెట్‌ను దివ్యాంగుల సంక్షేమం కోసం విడుదల చేశామని ఆయన తెలిపారు. వారికి నెలకు రూ.1500 పింఛన్ ఇస్తున్న తొలి రాష్ట్రం ఇదేనని పేర్కొన్నారు. దివ్యాంగులకు సేవ చేస్తే దేవుడికి సేవ చేసినట్లేనని ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ అన్నారు.

ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఎవరూ నిరుత్సాహపడకూడదని అన్నారు. తనకు చిన్నప్పుడు నత్తి ఉండేదని.. అయితే అది క్రమంగా దూరమైందని పేర్కొన్నారు. ఇవాళ తెలిసింది జనాభాలో 10 శాతం దివ్యాంగులు ఉన్నారని. మీకు తెలుసో.. తెలియదో.. నేను కూడా దివ్యాంగుడినే. నాకు చిన్నప్పటి నుంచి నత్తి.. మాటలు సరిగ్గా రావు. మా నాన్న గారి పేరు అడిగితే.. చెప్పలేకపోయేవాడ్ని. బాల్యంలో సినిమాలు చూసినప్పుడు నటించాలనే కోరిక కలిగింది. ఇంటి దగ్గర, పాఠశాలలో అందరితో కలిసి ఆడుకునేటప్పుడు.. నేను మాట్లాడితే అందరూ నవ్వేవారు. నన్ను చూసి హేళన చేసేవారు. దీంతో నేను మాట్లాడడానికే భయపడేవాడ్ని. మనసులోనే చాలా బాధపడేవాడ్ని.

అలాంటి నాకు సినిమాల్లో నటించాలనే కోరిక.. అందరూ నువ్వు చూడటానికి బాగుంటావు కదరా అనేవారు. కానీ నత్తి ఉందన్న భయంతో మెడిసిన్‌లో చేరి, డాక్టర్ అయ్యాను. ఆ తర్వాత కూడా నటుడ్ని కావాలనే కోరిక వెంటాడుతుంటే ధైర్యం చేసి సినిమాల్లోకి వచ్చాను. ఇప్పుడు ఆ నత్తిని కూడా అధిగమించి, 90 శాతం ఆ బాధ నుంచి బయటికి వచ్చాను. మనకు కావాల్సింది నమ్మకం, దాని కోసమే ఇదంతా చెప్పాను. మనం దివ్యాంగులం కాదు.. అందరితో సమానం అని నిరూపించాలి.

నేను మెడికల్ కాలేజీలో చదివే రోజుల్లో బస్సు ఎక్కేవాడ్ని. కండెక్టర్‌తో వైష్ణవి కాలేజీ బస్టాండు అని చెప్పి, టికెట్ తీసుకోవడానికి చాలాసార్లు ప్రయత్నించా. నత్తి వల్ల వైష్ణవి కాలేజీ అని చెప్పలేక.. టర్మినస్ అని చెప్పి 40 పైసాలు ఎక్కువ ఇచ్చి.. ముందే దిగి వెళ్లేవాడ్ని. ఇంత భయంకరంగా నత్తి ఉండి కూడా దాని నుంచి బయటికి వచ్చాను. కాబట్టి నిరుత్సాహపడకండి. మనకు జాలి వద్దు.. సహకారం కావాలి. నా జీవితాంతం నాలాంటి దివ్యాంగులకు సహాయం చేస్తాను అంటూ రాజశేఖర్ ముగించారు.

## కవి సమయం

### కర్తవ్య పాలన

కర్తవ్యోన్ముఖులను గావించునది
ఋణమార్గంలో నడిపిస్తూ
గమ్యానికి చేర్చునది
అరిషడ్వర్గాలను లోబరుచుకొని
కోరికల గుర్రాలకు పగ్గాలు వేసి
శాంతి, అహింస, కరుణ, ప్రేమ
దైవిక గుణాలను అలవర్చునది
భక్తి కరదీపిక భగవద్గీత
ఇష్టదేవతా సాక్షాత్కార మొనరించునది
భక్తి, జ్ఞాన,యోగ మార్గములలో
జీవితానికి దివ్యత్వం ఒసంగునది
స్వస్వరూప సాక్షాత్కారం ప్రసాదించునది
సకల మానవాళికి కర్తవ్య పాలన దిశగా
నడిపించు దివ్య, పవిత్ర గ్రంథం భగవద్గీత

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : మార్గశిర; తిథి : పూర్ణిమ రా.10.10; కృత్తిక ఉ.10.01; రా.వ.1.02ల 2.32.

ఆదివారం 03-12-2017

**మేషం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మర మ్మతులకు అనుకూలం.మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగ స్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవ సరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కార మవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమిత పడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సా హకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యో గస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహిం చటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమి కుల అత్యుత్సాహం అనర్థా లకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంత మంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహా యం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారు లకు అన్నివిధాలా అను కూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొం టారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విష యాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావల సిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సా హకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. కుటుంబీకుల



## లక్ష్మీదేవి స్వరూపమైన గోదాదేవి వృత్తాంతం!!

### సంకీర్తన

లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగంలో క్రీ.శ 776లో జన్మించినట్లు పురాణాలు చెపుతున్నాయి. ద్రవిడ భాషల్లో గోదాదేవికి కోదై, చూడిక్కొడుత్త నాచ్చియార్, ఆండాళ్, అనే నామాంతరములు గలవు. తెలుగు సాహిత్యంలో సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా ప్రఖ్యాతి వహించిన విజయనగర చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలు రచించిన తెలుగు ప్రబంధం ఆముక్తమాల్యద గోదాదేవీ వైశిష్ట్యమునకు ప్రతీక. ఈ ప్రబంధానికి విష్ణుచిత్తీయం అనే మరోపేరున్న సంగతి తెలిసిందే.

ఇక గోదాదేవి జన్మ వృత్తాంత్తాన్ని ఓ సారి పరిశీలిస్తే.. శ్రీరంగంలో ఆషాఢ శుద్ధ చతుర్దశిన, పుబ్బ నక్షత్రంలో గోదాదేవి జన్మించింది. గోదాదేవి, శ్రీ విష్ణుచిత్తులకు పూలతోటలో లభించిన కుమార్తె. ఈమెను విష్ణుచిత్తుల దంపతులు చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నారు. యుక్త వయస్సులో వచ్చిన తర్వాత లక్ష్మీస్వరూపమైన గోదాదేవి, తన శ్రీవారు అయిన రంగనాథుడినే తన పతిగా పొందాలను కుంటుంది.

వైష్ణవుడైన విష్ణుచిత్తుడు రంగనాథ స్వామిని ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో కొలిచేవాడు. ఇందులో భాగంగా... ప్రతిరోజూ స్వామివారికి పూలమాలలను సుందరంగా అల్లుకుని అలంకరణకు తీసుకుని వెళ్లేవాడు. అయితే వాటిని గోదాదేవి ముందే ధరించి తర్వాత స్వామివారికి పంపిస్తుంది.

ఈ రహస్యం తెలుసుకున్న విష్ణుచిత్తుడు దుఃఖించి రంగనాథుడికి మాలాధారణ గావించరు. దీంతో స్వామి వారి మొహం చిన్నబోతుంది, దీనికంతటికీ తన కుమార్తె తప్పిదమే కారణమని విష్ణు చిత్తుడు బాధపడుతుంటే.. రంగ నాథుడు విష్ణుచిత్తునితో ఇక ప్రతిరోజూ తనకు గోదాదేవి ధరించిన మాలాధారనే కావాలని ఆదేశిస్తారు. రంగన్న ఆదేశం మేరకే విష్ణుచిత్తుడు నడుచుకుంటాడు. ఙతలో శ్రీరంగనాథుడే తనకు భర్తగా రావాలని కోరుకుంటూ గోదాదేవి... తన తోటి బాలికలతో కలిసి తిరుప్పావై (తిరుప్పావు) వ్రతాచరణ చేస్తారు. ఈ వ్రతమహిమతో... లక్ష్మీ స్వరూపమైన గోదాదేవి శ్రీరంగనాథుడి సతీమణి అవుతుంది. రంగనాథుడి ఆజ్ఞమేరకే గోదాదేవికి, రంగనాథస్వామికి విష్ణుచిత్తుడు దేవేరులకు భూలోకంలో వైభవంగా వివాహం జరిపించాడని పురాణాలు పేర్కొంటు న్నాయి. వివాహా నంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది. అదిచూసి విష్ణుచిత్తుడు దుఃఖితుడైతే మలయప్ప స్వామి జ్ఞానోపదేశం చేస్తాడు. దీంతో విష్ణుచిత్తుడు గోదాదేవి లక్ష్మీస్వరూపి అని, తన కుమార్తె అన్న మాయ నుంచి బయటపడతాడు. ఇకపోతే... గోదాదేవి వ్రతాచరణ సమయంలో రచించిన తిరుప్పావై చాలా ప్రసిద్ధి చెందింది. దీనిని ధనుర్మాసంలో ప్రతిరోజూ రోజుకొక్కటి చొప్పున ఓ పాశు రం వైష్ణవ ఆలయాల్లో పఠించడం చేస్తారు. అందుచేత యువతులు ధనుర్మాసంలో 30 రోజుల పాటు గోదాదేవి వ్రతాచరణ చేస్తే తను మెచ్చిన, సుగుణుడైన భర్త లభిస్తాడని పురాణాలు చెబుతున్నాయి.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# డెంగీ జ్వరాల పట్ల అప్రమత్తం

### పరవాడ వైద్యాధికారణి ప్రమీల

పరవాడ:డెంగూ జ్వరాలు పట్ల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని పరవాడ వైద్యాదికారణి డాక్టర్ ప్రమీల అన్నారు. అన్ని జ్వరాలు డెంగూ కాదని, అయితే జ్వరము వచ్చిన వెంటనే వైద్యపరీక్షలు చేయించుకోవాలని అన్నారు.

పరవాడ పిహెచ్ సిలో రెండు డెంగూ కేసులు నమోదు అయ్యాయి అని అందులో ఒక్కరికీ తగ్గిందని మరికొక్కరికి వైద్యము చేస్తున్నారని అన్నారు.

జ్వరము రావటము, తగ్గటము, శరీరము మీద ఎర్రగా దద్దుర్లు రావటము, పళ్ళుంట రక్తము రావటము వంటివి డెంగూ వ్యాధి లక్షణాలు అని ఇవి వున్న వారు తక్షణమే వైద్యపరీక్షలు చేయించుకోవాలని అన్నారు. డెంగూ వైద్యపరీక్షలు పరవాడ పిహెచ్ సిలో చేస్తారని అన్నారు. డెంగీ వ్యాధి కారక దోమలు మన ఇంట్లో నిల్వ వున్న నీళ్ళలో వ్యాపించి జ్వరాలకు కారణము అవుతున్నాయని ప్రజలు వారానికి రెండుసార్లు నీటినిల్వలను పారబోసి, శుభ్రం పాటించాలని, ఇంట్లో పనికి రాని వస్తువులు, ఖాళీ సీసాలు, కొబ్బరిబొండాలు తదితరులను తొలిగించడము, ఫ్రిజ్, ఎసిలో నీరు నిల్వకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా వుంచుకొవాలని అన్నారు.

# మైక్యూర్ లో ఫిజియోథెరపీ వర్క్ షాప్



విశాఖపట్నం : మైక్యూర్ హాస్పటల్ ఫీజికల్ మెడిసిన్ అండ్ రీహాబిలిటేషన్ డిపార్ట్మెంట్ నందు అత్యాధునిక ఆస్టియో పతి, కిరోప్రాక్టర్ చికిత్సా విధానా లను నేర్పిచడానికి రెండు రోజులు వర్క్ షాప్ డిసెంబర్2న మరియు డిసెంబర్ 3వ తేదీన నిర్వహిస్తుంది. ఈ చికిత్సా విధా నాలను డాక్టర్ సోహరబ్ శర్మగారు తెలియజేశారు. సోహరబ్ శర్మ గారు వర్క్ షాప్ ద్వారా ఆస్టియోపతి, కిరోప్రాక్టర్ సమస్యలకువె%ద్యం అవసరం లేకుండా, వెన్నునోపి సమస్యలను ఏ విధంగా నయం చేయొచ్చో అనిఅవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుండి 50 మంది ఫిజియో థెరపిస్ట్ మరియు ఇద్దరు మలేషియా నుంచి హాజరు అయ్యారు.డాక్టర్ సోహరబ్ శర్మ ఆస్ట్రేలియాలో (సి.ఓ.ఎం.టి), స్పెయిన్ లో (జి.సి.ఎం.టి) మరియుయూరోప్ నందు ఆస్టియోపత్ స్పెషలైజేషన్ పొందారు.

డాక్టర్ మాట్లాడుతూ ఏలాంటి వైద్యంఅవసరం లేకుండా వెన్నునోపి సమస్యలు మరియు మెడ కండరాల సమస్యలను నయంచేయొచ్చని తెలిపారు. విదేశాల్లో ఉన్న అత్యాధునిక వైద్య విధానాలను మన భారతదేశంలో గత6 నెలలుగా అందు బాటులోకి వచ్చింది, ముందుగా అభివృధి చెందిన నగరాలూ ఐనా ఢిల్లీ, ముంబై, పూణే లోకి విస్తరించింది. మైక్యూర్ హాస్పిటల్ అభ్యర్థన మేరకు డాక్టర్ సోహరబ్ శర్మగారు మన విశాఖపట్నంలో ఫిజియోథెరపీ వర్క్ షాప్ నిర్వహించారు. మైక్యూర్ హాస్పిటల్ డాక్టర్ అయిన కె. మహేంద్రనాధ్ మాట్లాడుతూ విదేశాల్లో ఉన్న అత్యాధునిక వైద్య విధానాలను మన విశాఖపట్నం వారికీ చేరువ చేయాలనీ ఈ వర్క్ షాప్ నిర్వహించమని తెలిపారు.

## ప్రజా సమస్యలను తీర్చేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

### రచ్చబండ కార్యక్రమం ప్రారంభం



మాధవధార: ప్రజా సమస్యలను తీర్చేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రచ్చబండ కార్యక్రమాన్ని ప్రారంభించిమని ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్తలు సనపల చంద్రమౌళి, సత్తి రామకృష్ణరెడ్డి, పసుపులేటి ఉషాకిరణ్‌లు అన్నారు. ఉత్తర నియోజక వర్గం 35వ వార్డు శాంతినగర్‌లో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేద ప్రజలను తీవ్ర మోసం చేస్తుందని అన్నారు. వృద్దులు, వికలాంగులు, వితంవులకు పించన్లు అందజేయ్యడం లేదని అన్నారు. రేషన్‌కార్డులు మంజారు చేయ్యడంలో పూర్తిగా విఫలం చేందిందని అన్నారు. ప్రతి వార్డుల్లో అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను తీర్చడంలో ప్రత్యేక దృష్టి పెడుతుందని అన్నారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు పలు వినతులు అందజేశారు.

ఈ కార్య క్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 35వ వార్డు అధ్యక్షులు కట్టూమూరి సత్తిష్, మాజి కార్పొరేటర్ ఎస్.అప్పారావు, డి.నర్సింగరావు, శాంతినగర్ అధ్యక్షులు బి.గోవింద్, కె.చిన్న, వి.రాము, ఈశ్వరి, స్వామి, నాయుడు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాలకు మెటల్ రోడ్లు

### 50 గ్రామాల్లో 19 లింక్ మార్గాలకు రూ.15కోట్లు మంజూరు

కొయ్యూరు : మారుమూల గ్రామాలకు వెళ్లే రహదారుల రూపురేఖలు మారనున్నాయి. ఇక మట్టి మార్గాలకు చెక్ పడనుంది. మండల వ్యాప్తంగా మెటల్ రోడ్లు సదుపాయం కలగనుంది. ఈ మేరకు 50 గ్రామాల 19 లింక్ రోడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం రూ.15కోట్లు మంజూరు చేసింది. యు.చీడిపాలెం పంచాయతీలో జంగాలతోట నుంచి ఎర్రగొండ ఏడు కిలో మీటర్లు మెటల్ రోడ్డు నిర్మాణానికి రూ.2.1కోట్లు మంజూరయ్యాయి. అలాగే పలకజీడి నుంచి ఈదులబంద ఐదు కిలో మీటర్ల మెటల్ రోడ్డుకు రూ.1.5కోట్లు, బర్రంపేట నుంచి తూర్పుగోదావరి జిల్లా సరిహద్దు బర్దనాపల్లి వరకు నాలుగు కిలో మీటర్ల మేర మెటల్ రోడ్డుకు రూ.11కోట్లు, యు.చీడిపాలెం నుంచి ఉల్లిగుంట రోడ్డుకు రూ.80లక్షలు మంజూరయ్యాయి. అలాగే ఎర్రగొండ-తీగలమెట్ట రోడ్డుకు రూ.కోటి, ఆర్.కొత్తూరు, కొత్తూరుకు రూ.24లక్షలు, బర్రంపేట కొప్పుకొండకు రూ.69లక్షలు, రేవళ్లు బూరుగుపాలెం రూ.70లక్షలు, గొట్టెటపాడు కంపమామిడి రూ.43లక్షలు, కొత్తపల్లి తాటిమానుపాలెం రూ.48లక్షలు, బిల్లలపాలెం ఈదులబంద రూ.1.62కోట్లు, చోద్యం బాలారం మీదుగా డి.మల్లవరంకు రూ.80లక్షలు, పెదమాకవరం కత్తిరాళ్లలద్దికి రూ.69లక్షలు, మర్రిపాలెం రెల్లలపాలెంకు రూ.47లక్షలు, మల్లవరం మాడుగుల,



మెటల్ రోడ్డుగా మారనున్న బూదరాళ్ల మార్గం

కన్నంపేట నుంచి ఆర్.కొత్తూరు, బకులూరు మెటల్ రోడ్ల నిర్మాణాలకు రూ.50లక్షలు చొప్పున మంజూరయ్యాయి. అలాగే బూదరాళ్లకు బిటి రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.3కోట్లు మంజూరు చేసింది. దీనికి సంబంధించి టెండరు ప్రక్రియ జరుగు తోంది. ఈ మార్గాలు పూర్తయితే రవాణా సమస్య తీరు తుందని గిరిజనులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఎల్ఐసి ఏజెంట్లు పాలసీదారులకు మెరుగైన సేవలు అందించాలి



ఏజెంట్ల సమావేశంలో మాట్లాడుతున్న నర్సీపట్నం ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ రాజు

నాతవరం : జీవిత బీమా సంస్థ(ఎల్ఐసి) ఏజెంట్లు పాలసీ దారులకు సకాలంలో మెరుగైన సేవలు అందించాలని నర్సీపట్నం బ్రాంచ్ మేనేజర్ ఎ.రాజు అన్నారు. శనివారం మండల కేంద్రమైన నాతవరంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీమా చేసిన ప్రతీ పాలసీదారుడుకు సకాలంలో సేవలు అందించి బీమా సంస్థ(ఎల్ఐసి)కు మంచి పేరు సంపాదించడంతో పాటు దేశంలో అగ్రగామిగా నిల పాలన్నారు. భారతదేశంలో నర్సీపట్నం బ్రాంచిని మొదటి స్థానంలో నిలపేందుకు ప్రతీ ఏజెంట్ కృషి చేయాలన్నారు. ఎక్కువ పాలసీలు చేయించినందుకు గాను దేశంలో నర్సీపట్నం బ్రాంచి ఐదో స్థానంలో నిలిచిందన్నారు. ప్రజలు, ప్రైవేటు ఏజెన్సీలను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఏజెంట్లు పాల్గొన్నారు.

## హిందీ పరిక్షలకు అఖరు తేది

### ఈనెల 15

భీమునిపట్నం : దక్షిణ భారత హిందీ ప్రచారసభ చెన్నై వారు నిర్వహిస్తున్న హిందీ పరీక్షలైన హిందిపరిచయి, ప్రాధమిక మద్యమ,రాష్ట్ర భాష ,విశారద పూర్వార్థ, రాష్ట్ర భాష, విశారద ఉత్తరార్ధ,ప్రవీణ మొదలగు పరిక్షలకు, ఫీజు కట్టడానికి ఈ నెల 15 ఆఖరు తేది అని ఆదర్శ హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్.కె.కృష్ణారావు తెలిపారు.ఈ పరిక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి 10,11 తేదేలలో జరగుతాయని తెలిపారు. ఆదర్శ హిందీ ప్రేమి మండలి ఆద్వర్యంలో ఈ నెల 19. నుంచి ప్రారంభించామని ఎవరైనా పరీక్షలకు హాజరు అవ్వాలంటే 08933-229449, 8985 647419 ఈ నంబర్ లను సప్రదించాలని ఆయన అన్నారు.

## దీవిస్ ఉద్యోగుల రక్తదానం

భీమినిపట్నం : చిప్పాడ దీవిస్ కంపిని ఉద్యోగులు రక్తదానం చేశారు ఈ కార్యక్రమము లో స్వచ్ఛధంగా 180 మంది పాల్గొన్నారు. పై స్థాయి ఉద్యోగులు నుంచి కింది స్థాయి ఉద్యోగులు కూడా పాలుగున్నారు మొత్తం 180 యూనిట్ లు సేకరించామని రక్త దానం చేస్తే ఒకరి ప్రాణాలు కాపాడి వారమవుతామని అన్నారు. సేకరించిన రక్తాన్ని విశాఖ లో రక్త నిది కేంద్రాలకు అందజేస్తామని దీవిస్ ప్రతినిది నాగరాజు తెలిపారు.

## ఘనంగా ఈద్ మీలాద్ ఉన్ నబీ



నర్సీపట్నం : నర్సీపట్నంలో ముస్లిం సోదరులు ఈద్‌మీలాద్ ఉన్ నబీ పండుగను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే మసీదుకు చేరుకొని ప్రత్యేక నమాజ్ అనంతరం భారీ ర్యాలీగా నర్సీపట్నం పురవీధుల్లో తిరిగి మహ్మద్ ప్రవర్త యొక్క గొప్పతనాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జామియా మసీదు కమిటీ ప్రెసిడెంట్ హుస్సేన్, ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎరకాకు 21 బస్తాల దిగుబడి

యలమంచిలి రూరల్ : మండలంలోని ఏటికొప్పాక గ్రామంలోని వరి రైతుల పొలాల్లో పంట కోత ప్రయోగం చేపట్టగా ఎకరాకు 21 కాటా బస్తాల దిగుబడి వచ్చినట్టు వ్యవసాయ విస్తరణాధికారి దేముళ్లు తెలిపారు.

# ఘనంగా మిలాడి నభీ



భీమునిపట్నంలో ఉన్న జమ్మిమసీద్ లో మహమ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా మసీద్ నుండి భీమిలి పురవీదులు గుండా ఆయన్ని స్మరిస్తూ శాంతి ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రెసిడెంట్ షేక్ అన్వర్ హుసేన్ ,ముసా,అస్లంఖాన్,,షేక్ భషేర్ తదితరులు పాల్గొన్నారు.

### నాగవంశం కులస్తులను

## బీసీ-ఏలో చేర్చాలని వినతి

విశాఖపట్నం: ఆర్థిక, సామాజిక, రాజకీయంగా వెనుకబడిన నాగవంశం కులస్తులను బీసీ-డీ జాబితా నుంచి బీసీ-ఏలోకి చేర్చాలని ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు గాడు అప్పలనాయుడు, కార్యదర్శి ప్రకాశరావు, సంఘం జిల్లా అధ్యక్షుడు బుగత నర్సింగరావు, సంఘం కోశాధికారి సంజీవ రావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా నాగవంశం కులస్తులను బీసీ-ఏ జాబితాలో చేర్చి న్యాయం చేయాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.



**మహమ్మద్ సల్లెల్లాహు అలైహి వసల్లం జయంతి సందర్భంగా మిలాదున్నబి పురస్కరించుకుని సీరత్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పదివేల మంది ముస్లిం సోదరులు శాంతియాత్రను ఘనంగా నిర్వహించారు. ఈయాత్ర 70 అడుగుల మీదుగా జగదాంబ సెంటర్, పూర్ణామార్కెట్, మెయిన్‌రోడ్డు మీదుగా వెళ్ళి శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండి అత్‌హర్, జనాబ్ హైదర్ అలీ సింకా, ఎస్.ఎ.మునీర్, ఎస్.కె.అహహ్మద్ వలీ, సయ్యద్ బురాని భాషా, మహబూబ్ షరీఫ్, అమీర్‌జాన్, రఫీ, రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.**

# జాబులు ఊడదీయడమే బాబు జాబా.?

### - 2 సంవత్సరాలుగా జీతాలివ్వకుండా లింక్ వర్కర్లను ఎలా తీస్తారు.?

### - ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం.అప్పలరాజు

నర్సీపట్నం : అంగన్వాడీ వ్యవస్థను ఉంచుతారా..? ఊడపీకుతారా..? అని అంగన్వాడీ అసోసియేషన్(ఏఐటియుసి) జిల్లా అధ్యక్షులు ఎం.అప్పలరాజు ప్రశ్నించారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2 సంవత్సరాలుగా లింక్ వర్కర్లకు జీతాలు ఇవ్వలేదన్నారు. నేడు వారిని తీసేసేందుకు కమిషనర్ ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారన్నారు. మహానాడులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగాల కల్పన విషయమై మాట్లాడి 2వేల ఉద్యోగాలు రాష్ట్రంలో మినీ వర్కర్లని నియమించాలని గొప్పలు చెప్పారన్నారు. జాబు ఊడదీయడమే బాబు పని అని ఎద్దేవా చేశారు. 2 సంవత్సరాలుగా జీతాలు ఇవ్వకుండా ఏ ఉద్దేశ్యంతో వారిని తొలగిస్తున్నారో తెలియజేయాలన్నారు. ఇప్పుడు మళ్లీ అంగన్వాడీలపై అదనపు భారం పడుతుందన్నారు. సంవత్సర కాలంగా ఇంటి అద్దె బిల్లులు, గ్యాస్ బిల్లులు చెల్లించకపోవడంతో అంగన్వాడీ కార్యకర్తలు అవమానాలకు గురవుతున్నారన్నారు. రేపో మానో ఆయాలను తొలగించేందుకు రంగం సిద్ధం చేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో ముట్టడికి పిలుపునిచ్చారు. అభ్యుదయవాదులు కలిసికట్టుగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి ఉపాధి వ్యతిరేక కార్యక్రమాలపై నిలదీయాలని చెప్పారు. అంగన్వాడీలు లేకుంటే క్షేత్రస్థాయిలో సమాచారం ఉండదన్నారు. కనీసం మరుగుదొడ్ల నిర్మాణం లక్ష్యం, ఓటరు జాబితా కూడా అంగన్వాడీ లేకుండా జరగవనే విషయం అందరూ గుర్తించాలని కోరారు.



ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు అప్పలరాజు

## రాష్ట్రాన్ని అదోగతి పాలు చేస్తున్న చంద్రబాబు

### అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త వరుడు కళ్యాణి

రావికమతం : రాష్ట్రాన్ని చంద్రబాబు అదోగతి పాలు చేస్తున్నారని వైసిపి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త వరుడు కళ్యాణి అన్నారు. కొత్తకోటలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల యొక్కల కష్టాలు, సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె కళ్యాణి మాట్లాడుతూ రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ వట్టి బూట కమన్నారు. చంద్రబాబు అధికారం చేపట్టాక రాష్ట్రాన్ని 2లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టేశారన్నారు. . జగన్ అధికారం చేపట్టాక నవరత్నాల ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. ఈ సందర్భంగా టీడీపీకి సీనియర్ నాయకుడు గట్టా బెన్నయ్యదొర వైసిపిలో చేరారు. ఆయనకి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ముక్కా మహాలక్ష్మినాయుడు, గుమ్ముడు సత్యదేవా, కంచిపాటి జగ్గారావు, పత్తివాడ చిన్నంనాయుడు, కేదారిశెట్టి గున్నాజిరావు, వాసుగోవిందరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

2018 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్
కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749, 2781865

## మరుపాక మోడల్ స్కూల్‌కు రూ.30వేల విరాళం

రావికమతం : మరుపాక ఏపి మోడల్ స్కూల్ అభివృద్ధికి రాజన్న ఫౌండేషన్ చైర్మన్ రాజు రూ.30వేల విరాళం అందజేశారు. పాఠశాలలో వివిధ అసంపూర్తి పనులకు ఆర్థిక సహాయం చేయాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.కృష్ణవేణి, విద్యా కమిటీ చైర్మన్ జి.సత్తిబాబు రాజును కోరారు. ఈ మేరకు ఆయన తమ సంస్థ ప్రతినిధితో రూ.30వేలు నగదు ప్రిన్సిపాల్‌కు అందజేశారు.

## ఉపాధి బకాయిలు చెల్లించాలి

రోలుగుంట : జిల్లాలోని ఉపాధి కూలీలకు రూ.70కోట్లు వరకు బకాయిలు ఉన్నాయని తక్షణమే వాటిని విడుదల చేయాలని వ్యవసాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న డిమాండ్ చేశారు. ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం పని చేసిన 15 రోజుల్లో వేతనం చెల్లించకపోతే సంబంధిత అధికారులపై కేసు పెట్టవచ్చునని తెలిపారు. కానీ ఇది ఎక్కడా అమలు కావడం లేదన్నారు. మండల వ్యాప్తంగా 2 వేల మంది కూలీలకు రూ.5కోట్ల వరకు వేతనాలు చెల్లించాల్సి ఉందన్నారు. తక్షణమే వేతనాలు చెల్లించకపోతే దశల వారీగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. ఆయనతో పాటు సంఘం జిల్లా నాయకులు ఈరెల్లి చిరంజీవి ఉన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE JUDGE:**
**ADDITIONAL FAMILY COURT AT VISAKHAPATNAM.**
**F.C.O.P.177/2017**

**Between**
**K.Narasamma @ Meena ...Petitioner**
**And**
**K.Kishore Kumar ...Respondent**

**NOTICE TO RESPONDENT**

**K.Kishore Kumar, S/o.Nanaji,**
**Hindu, aged 35 years, R/o.D.No.10-71/7,**
**Sairam Colony, Madhurawada,**
**Visakhapatnam.**

The notice that the above F.C.O.P. filed by the petitioner for DECREE OF DIVORCE DISSOLVING THE MARRIAGE. The same stood posted to On: **27-12-2017** for your appearance on that day you should attend the court in person or through Advocate at about **10-30 A.M** Failing which the matter will be decided in your absence.

**Advocate for the Petitioner**
**S.N.K.Mahanthi,**
**O.Varalakshmi**
**Advocates,**
**Plo.2, City View Apartments**
**Ramnagar, Visakhapatnam.**
**Ph: 2525100**

# చిత్రభాను

# పెళ్లికి వేళయిందిా..?

అగ్ర కథానాయికల ప్రేమ, పెళ్లి తాలూకు వార్తలు అభిమానుల్లో ఎప్పుడూ ఆసక్తిని రేకెత్తిస్తుంటాయి. తాజాగా కమల్‌హాసన్ ముద్దుల తనయ శ్రుతిహాసన్ వివాహం గురించి ముంబయి సినీ వర్గాల్లో ఓ వార్త చక్కర్లు కొడుతున్నది. లండన్‌కు చెందిన థియేటర్ ఆర్టిస్ట్ మైఖేల్ కోర్సెల్‌తో శ్రుతిహాసన్ ప్రేమలో వున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది వాలైంటైన్స్ డేను పురస్కరించుకొని మైఖేల్ ముంబయికి వచ్చినప్పుడు ప్రేమికులిద్దరూ అనుకోకుండా మీడియా కెమెరాలకు చిక్కారు. ఆ తర్వాత అనేక సందరాల్లో తన ప్రేమ వ్యవహారం గురించి పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు సమాధానం దాటవేస్తూ వచ్చింది శ్రుతిహాసన్. ప్రేమ తన వ్యక్తిగతమని, దాని గురించి బాహాటంగా మాట్లాడటం ఇష్టం లేదని తేల్చిచెప్పింది. తాజాగా శ్రుతిహాసన్ తన తల్లి సారిక, ప్రియుడు మైఖేల్ కోర్సేల్‌తో కలిసి వున్న ఫొటో ఒకటి సోషల్‌మీడియాలో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నది. దీంతో శ్రుతిహాసన్ త్వరలో పెళ్లిపీటలెక్కబోతుందనే వార్తలు ఊపందుకున్నాయి. ప్రియుడు మైకేల్‌కోర్సేల్‌ను శ్రుతిహాసన్ తన తల్లి సారికకు పరిచయం చేసిందని, పెళ్లి నేపథ్యంలోనే కుటుంబ సభ్యులందరూ కలుసుకున్నారని వార్తలు వెలువడుతున్నాయి.




## పెళ్లి తర్వాత ఊహించని నిర్ణయం



టాలీవుడ్ టాప్ హీరోయిన్లలో ఒకరైన సమంత ఇటీవలే తన ప్రియుడు నాగ చైతన్యతో కలిసి వైవాహిక జీవితంలోకి అడుగు పెట్టింది. పెళ్లి తర్వాత కూడా సినిమాలు చేస్తానని ముందే ప్రకటించిన సమంత పెళ్లికి ముందే కమిటైన పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా గడుపుతోంది. కాగా... పెళ్లి తర్వాత సమంత ఎవరూ ఊహించని నిర?యం తీసుకుంది. నిర్మాతగా సినిమా చేయడానికి సిద్ధమైంది. ఈ మేరకు 'యూటర్న్' అనే కన్నడ సినిమా రైట్స్ కొనుగోలు చేసి దాన్ని తెలుగులో తీసేందుకు ప్లాన్ చేస్తోంది. కన్నడంలో చిన్న సినిమాగా విడుదలైన 'యూటర్న్' అక్కడి బాక్సాఫీసు వద్ద పెద్ద విజయం సాధించింది.
%--%యూటర్న్%--%ను తెలుగులో రీమేక్ చేస్తే ఇక్కడ కూడా బాగా వర్కౌట్ అవుతుందని సమంత నమ్ముతుంది. సమంతకు సపోర్టుగా నాగార్జున నిర్మాతగా మారాలనే సమంత ఆలోచనకు మామయ్య నాగార్జున సపోర్టు కూడా ఉంది. 'యూటర్న్' చిత్రాన్ని తెలుగులో రూపొందిస్తే రిలీజ్ విషయంలో తన పూర్తి సహకారం ఉంటుందని నాగార్జున హామీ ఇచ్చారట. దర్శకత్వం అతడే... కన్నడ వెర్షన్‌కు దర్శకత్వం వహించిన పవన్‌కుమార్ తెలుగులో తెరకెక్కనున్న చిత్రానికి కూడా దర్శకత్వం వహించనున్నాడు. 'యూ టర్న్' మూవీ డీల్ కోసం తన భర్త నాగచైతన్యతో కలిసి ఇటీవల బెంగళూరు వెళ్లిన సమంత సినిమా ప్రివ్యూ చూసిన తర్వాత సినిమా చేయాలనే నిర?యానికి వచ్చిందట. దర్శకుడితో కూడా చర్చించింది. యూటర్న్ లో జర్నలిస్టు పాత్రలో సమంత 'యూటర్న్' సినిమాలో సమంత కూడా నటించనుంది. ఇందులో ఆమె జర్నలిస్టు పాత్రలో కనిపించనుందని సమాచారం. తెలుగు, తమిళంలో ద్విబాషా చిత్రంగా దీన్ని రూపొందించేందుకు ప్లాన్ చేస్తున్నారు.


## 'హలో' ఇది గమనించారా?



దివంగతులైన టాలీవుడ్ లెజెండ్ అక్కినేని నాగేశ్వరరావుతో పాటు అక్కినేని ఫ్యామిలీ మొత్తం కలిసి నటించిన చిత్రం 'మనం'. ఈ సినిమా ప్రతి తెలుగు ప్రేక్షకుడిని మెప్పించింది.

ఏఎన్ఆర్ నటించిన చివరి సినిమా కూడా ఇదే. విక్రమ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సెంటిమెంట్, ఎమోషన్స్, స్క్రీన్ ప్లే ఇలా అన్నీ హైలెట్ అయ్యాయి. ఎంతో అద్భుతంగా ఉన్న, అందరినీ మెప్పించిన ఈ సినిమాకు బంగారు నంది అవార్డు ఖాయమని అంతా భావించారు. కానీ అలా జరుగలేదు. ఇటీవల టాలీవుడ్లో నంది అవార్డులపై వివాదం నడుస్తున్న నేపథ్యంలో.... 'హలో' ట్రైలర్ ప్రారంభంలో వేసిన కొన్ని కార్డ్స్ చర్చనీయాంశం అయ్యాయి. ఆ స్లైడ్స్ వేయడం ద్వారా నంది అవార్డులపై నాగార్జున పరోక్షంగా వ్యంగాస్త్రం వదిలారని చర్చించుకుంటున్నారు. హలో టీజర్లో వేసిన కార్డ్స్‌లో ఏముంది? 'మనం' సినిమాను మీరు మీ హృదయపూర్వకంగా ఆదరించి అతిపెద్ద అవార్డు అందించారు. మనం మేకర్స్ నుండి వస్తున్న మరో చిత్రం 'హలో'..... అంటూ థియేట్రికల్ ట్రైలర్లో స్పెషల్ కార్డ్స్ వేశారు. దీన్ని చూసిన చాలా మంది 'మనం' చిత్రానికి నంది అవార్డు రాని విషయాన్ని గుర్తు చేసుకుంటున్నారు. అవి నాగార్జున క్రియేట్ చేసినవేనంట 'హలో' ట్రైలర్ మొదలయ్యే ముందు వేసిన టైటిల్ కార్డ్స్ నాగార్జున కావాలని ప్రత్యేకంగా వేయించినవే అని, 'మనం' ప్రతి తెలుగు ప్రేక్షకుడి మదిని దోచినప్పటికీ అవార్డుల పరంగా తగిన గుర్తింపు రాలేదనే అసంతృప్తి నాగార్జునలో ఇప్పటికీ ఉందని అంటున్నారు. ప్రస్తుతం ఇండస్ట్రీలో నంది అవార్డుల వివాదం నడుస్తున్న నేపథ్యంలో నాగార్జున ఇలా ప్రత్యేకంగా కార్డ్స్ వేయించారని అంటున్నారు.

## 'అజ్ఞాతవాసి' మూవీ కథ ఇదేనా?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, త్రివిక్రమ్ కాంబినేషన్లో 'అజ్ఞాతవాసి' అనే సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈచిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలవ్వగా మంచి రెస్పాన్స్ వచ్చింది. అసలే పవన్ కళ్యాణ్-త్రివిక్రమ్ కాంబినేషన్ అంటే క్రేజ్ ఓ రేంజిలో ఉంటుంది. పోస్టర్ రిలీజ్ తర్వాత సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. స్టార్ హీరోలు, డైరెక్టర్ల సినిమాలపై తరచూ ఏదో ఒక రూమర్ ప్రచారంలో ఉంటుంది. తాజాగా 'అజ్ఞాతవాసి' కథపై గురించి ఓ ఆసక్తికర వార్త వెలుగులోకి వచ్చింది. ఓ హాలీవుడ్ మూవీ చూసి ఇన్‌స్పైర్ అయి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారట త్రివిక్రమ్. 'ది హెయిర్ అప్పారెంట్' అనే ఓ ఇంగ్లిష్ చిత్రాన్ని చూసిన తర్వాత త్రివిక్రమ్ 'అజ్ఞాతవాసి' కథ రాసుకున్నాడని వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. 'ది హెయిర్ అప్పారెంట్' కథేంటి? 'ది హెయిర్ అప్పారెంట్' కథ పరిశీలిస్తే.... ఓ ధనవంతుడు అనుకోకుండా ఓ ప్రమాదంలో చనిపోతాడు. అతనికి ఇద్దరు భార్యలు. అతని ఆస్తంతా కాజేయాలని ఓ ముఠా కుట్ర పన్నుతుంది. అయితే ధనవంతుడి మొదటి భార్యకి ఓ కొడుకు ఉంటాడు. తను ఎక్కడున్నాడో అంతుపట్టదు. అతని కోసం సాగించిన అన్వేషణ, అతనొచ్చాక ఎదురైన పరిణామాలతో కథ సాగుతుంది. 'అజ్ఞాతవాసి' చిత్రానికి, దీనికి సంబంధం ఉందా? 'అజ్ఞాతవాసి' కథ కూడా 'ది హెయిర్ అప్పారెంట్' కథకు దగ్గరగా ఉంటుందని, కాకపోతే దీనికి తెలుగు నోటివిటీ, వివిధ సందర్భాలు, కొత్త పాత్రలు జోడించి త్రివిక్రమ్ 'అజ్ఞాతవాసి' సినిమా కథ రాసుకున్నాడని అంటున్నారు. హిట్ కాంబినేషన్, హ్యాట్రిక్ ఖాయమేనా? పవన్ కళ్యాణ్, త్రివిక్రమ్ కాంబినేషన్ అంటే సూపర్ హిట్టే. గతంలో ఈ ఇద్దరి కాంబినేషన్లో వచ్చిన 'జల్సా', 'అత్తారింటికి దారేది' చిత్రాలు భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. 'అజ్ఞాతవాసి' సినిమాతో వీరు హ్యాట్రిక్ కొట్టడం ఖాయం అంటున్నారు అభిమానులు.

## శ్రీముఖితో రొమాన్స్ చేశా..



డిసెంబర్ 8 న భారీ ఎత్తున విడుద్ల్వతోన్న బీటెక్ బాబులు. నందు, శౌర్య, శ్రీముఖి, రోషిణి ప్ర్ధాన్ పాత్ర్లో జేపీ క్రియేషన్స్ బ్యానర్ పై ధ్న జమ్ము నిర్మించిన చిత్రం బీటెక్ బాబులు. శ్రీను ఈ మంది దర్శకత్వం వ్హించారు. అన్ని ప్నులు పూర్తిచేసుకుని తెలుగు రాష్ట్రాల్లో డిసెంబ్ర్ 8న భారీ ఎత్తున రిలీజ్ అవుతుంది. ఈ సంద్ర్భం గా హీరో నందు మాట్లాడుతూ, ' పెళ్ళిచూపులు త్ర్వాత చాలా మంచి పాత్ర ఈ సినిమాలో ద్క్కింది. నా పాత్ర ప్ర్తీ ప్రేమికుడిగా క్నెక్ట్ అయ్యే విధంగా ఉంటుంది. శ్రీ ముఖికి ..నాకు మ్ధ్య వ్చ్చే ప్రేమ స్న్నివేశాలు హృద్యాన్ని హ్త్తుకుంటాయి. సీరియ్స్‌గా ల్వ్ ట్రాక్ న్డుస్తూనే...న్వ్వులు పువ్వులు పూయించే కామెడీ స్న్నివేశాలు కూడా హైలైట్ గా ఉండేలా ద్ర్శ్కుడు చ్క్కా తెరకెక్కించారు. మంచి అవుట్ పుట్ వచ్చింది. సినిమాపై యూనిట్ అంతా చాలా న్మ్మ్కంగా ఉన్నాం. ప్రేక్ష్కులు కూడా మాచిత్రాన్ని ఆద్రిస్తార్ని కోరుకుంటున్నా' అని అన్నారు. స్రైనోడు స్వ్వాప్ చేశా.. నటుడు ఆలీ మాట్లాడుతూ,' చాలా కాలం తర్వాత ఈ చిత్రంతో మ్ళ్ళీ స్వ్వాప్ చేశా. స్రైనోడు స్వ్వాప్ అద్రొట్టాన్ని అంతా అంటున్నారు. ఇప్పటికే స్వ్వాఫ్ ట్రైలర్‌కు సోషల్ మీడియాలో బాగా పాపుల్ర్ అయింది. శ్రీను కొత్త కుర్రాడైనా అనుభ్వం గ్ల డైరెక్ట్‌లా క్థ్ను డీల్ చేశాడు. సినిమా విజయం సాధించి అంద్రికీ మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నా' అని అన్నారు. ప్రియురాలు గొప్పదా? ప్రేమ గొప్పదా? చిత్ర దర్శకుడు శ్రీను ఈ మంది మాట్లాడుతూ, 'మంచి కంటెంట్ తో తెర్కెక్కించాం. ఇంజనీరింగ్ చ్దువుకుంటోన్న న్లుగురు విద్యార్థుల జీవితాలు ఎలా ఉంటాయి? రెగ్యుల్ర్ గా వాళ్ల లైఫ్ స్టైల్ ఎలా ఉంటుంది? ప్రియురాలి ప్రేమ గొప్పా? త్లిదండ్రుల ప్రేమ గొప్పా? అనే అంశాల్కు హాస్యం..సెంటిమెంట్ స్న్నివేశాలు జోడించి అన్ని వ్ర్గాల ప్రేక్ష్కుల్కు క్నెక్ట్ అయ్యే విధంగా తెర్కెక్కించాం. ముఖ్యంగా యువ్త్ను టార్గెట్ చేసే సినిమా అవుతుంది. ఇప్ప్టికే రిలీజైన ప్ర్చార చిత్రాల్కు అంద్రి నుంచి మంచి స్పంద్న ల్భించింది. చిన్న సినిమా అయినా క్వాలిటీ పరంగా నిర్మాత్లు ఎక్కా్డ రాజీ ప్డేదు. డిసెంబర్ 8న ప్రేక్షకుల ముందుకు వ్స్తున్నాం. తప్ప్కుండా మా సినిమాని అంద్రూ ఆద్రిస్తార్ని కోరుకుంటున్నాం' అని అన్నారు.

### కాపు బిల్లు ఆమోదంపట్ల హర్షం

# సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

**ముఖ్యమంత్రికి అండగా వుంటాం: పొట్టి మూర్తి -- బీసీలు సహకరించాలి: కేదారి లక్ష్మి**



విశాఖపట్నం సిటీ: శనివారం అసెంబ్లీ సమావేశంలో కాపు బిల్లు అమలు చేసేందుకు సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ తీర్మానంలో సభ్యులంతా ఆమోదం తెలపడంతో కాపు వర్గాల్లో ఆనంద హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన మేనిఫెస్టోలో కాపు కులస్తులను బీసీలుగా గుర్తిస్తామని చెప్పి నేడు సభలో బిల్లు పెట్టడానికి ఆమోదం తెలపడం ఎంతో ఆనందదాయకంగా ఉందని అఖిల భారత కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి కరణం నర్సింగరావు అన్నారు. శనివారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ పోరాటం ఇన్నాళ్లకు ఫలించిందని ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కాపు నాయకుడు పొట్టి మూర్తి మాట్లాడుతూ రిజర్వేషన్‌కు చట్టబదద్ధత కల్పించేందుకు టీడీపీ ప్రభుత్వం కృషి చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. బిల్లు తీర్మానానికి ఆమోదం తెలిపేందుకు ఓకే చెప్పడం కాపుల గుండెల్లో చంద్రబాబు గూడుకట్టుకున్నారని తెలిపారు. కాపు కులస్తులందరూ చంద్రబాబు వెన్నంటే ఉండి అధికారాన్ని కట్టబెట్టేందుకు మళ్లీ గెలిపించుకుంటామని మూర్తి పేర్కొన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్‌లలో తెలుగుదేశం పార్టీ కాపుల బిల్లు ప్రవేశపెట్టేందుకు మద్దతుగా కాపులంతా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని అఖిల భారత కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రి స్వామి పేర్కొన్నారు. కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలను బీసీ ఎఫ్‌గా చేర్చడం ఆనందదాయకమన్నారు. ఎవ్వరికీ అన్యాయం జరగనివ్వకుండా ప్రజలందరికీ సమ న్యాయం చేసిన ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు పాలనపట్ల ప్రజలకు నమ్మకం కలిగే విధంగా కీలక నిర్ణయం తీసుకోవడంపట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు అఖిల భారత కాపు సంఘం మహిళా నాయకురాలు కేదారి లక్ష్మి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మజ్జి రమణి, సన్యాసినాయుడు, గుర్ల నాగమణి, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



### వైదిక విజ్ఞాన విపంచి ఆధ్వర్యంలో

# శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కల్యాణం నేడు

- టిటిడి వారిచే శ్రీవారి కల్యాణ, ఉంజల్, తదితర సేవలు
- వుడా చిల్డ్రన్ ఎరినా వేదికగా అన్ని ఏర్పాట్లు పూర్తి
- కల్యాణానికి వచ్చే భక్తులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరుకావాలి
- వైదిక విజ్ఞాన విపంచి ధార్మిక సేవా సంఘం అధ్యక్షుడు డా.. పి.వి. రమణ మూర్తి



విశాఖపట్నం: ప్రతీ ఒక్కరు హిందూ ధర్మాన్ని అనుసరించి, ఆచరించి, తెలియపరిచి తరించాలని వైదిక విజ్ఞాన విపంచి ధార్మిక సేవా సంఘం పలు ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా నేటి సాయంత్రం గం. 4. 30 ని.లకు ఉడా చిల్డ్రన్ ఎరినా, మొదటి అంతస్తు, సిరిపురం జంక్షన్ వద్ద టిటిడి దేవస్థానముల వారిచే వైదిక విజ్ఞాన విపంచి ధార్మిక సేవా సంఘం, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస దివ్య కల్యాణం, ఉంజల్, తదితర సేవలు ఘనంగా నిర్వహించబడుతున్నట్లు వైదిక విజ్ఞాన విపంచి ధార్మిక సేవా సంఘం అధ్యక్షుడు డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి ( కళా ఆసుపత్రి అధినేత ), సంస్థ సెక్రటరీ హరిభాను ప్రసాద్‌లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కల్యాణ ఘట్టం సాంప్రదాయంగా సమర్పించి సంగీత, సాహిత్య, వేద, నాద, నృత్య రూపకములతో కడు రమ్యంగా ప్రదర్శింపబడునని రమణమూర్తి పేర్కొన్నారు. ఊంజల్ సేవలో భాగంగా స్వరనీరాజనం కార్యక్రమం ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమాల నిర్వహణ పాణంగిపల్లి రంగనాథ స్వామి బృందం నిర్వహించగా, వ్యాఖ్యానకర్తగా మండలిక కృష్ణ కుమార శర్మ వ్యవహరిస్తారు. ఆర్తి, ఆర్ద్రత, భావలను శృతి, లయ, స్వరాలుగా మలచగల మధుర గాయకులు సత్తిరాజు వేణుమాధవ్‌చే స్వరనీరాజనం, కిరణ్మయి నృత్యాలయ మరియు నూకాంబిక నృత్య నికేతన్ వారిచే ఈ సందర్భంగా నృత్య ప్రదర్శన నిర్వహించబడునన్నారు. ఈ ప్రదర్శనలకు ధనుంజయ & పార్టీ వారిచే వాద్య సహకారం అందించబడుతుంది. మల్లేశ్ & పార్టీ, శ్రీకాకుళం వారిచే నాదస్వరం ఉంటుందని రమణమూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న భక్తులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరు కావాలని, సెల్‌ఫోన్‌లు స్విచ్ ఆఫ్ చేసి నిరంతర భగవన్నామ స్మరణతో గడపాలని, హిందూత్వాన్ని ఆచరించాలని, ప్రోత్సహించాలని వైదిక విజ్ఞాన విపంచి ధార్మిక సేవా సంఘం అధ్యక్షుడు డా.. పైడి వెంకట రమణ మూర్తి తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమాల పూర్తి వివరాలకు www.vipanchivizag.org / www.vipanchivizag.info ని దర్శించవచ్చునన్నారు. నూతనంగా ప్రారంభింపబడిన ఈ విపంచి ఛానల్‌లో చేరటానికి మీరు చేయవలసినదల్లా గూగుల్ ప్లే స్టోర్‌లో టెలిగ్రాం యాప్‌ని ఇన్‌స్టాల్ చేసి పైన ఇచ్చిన లింక్ https://t.me/vipanchivizag క్లిక్ చేసి జాయిన్ బటన్ నొక్కితే మీకు ఎప్పటికప్పుడు తాజా సమాచారం మీ మొబైల్‌లో సిద్ధంగా బట్వాడా అవుతుందన్నారు.

కల్యాణ నిర్వాహకులు శ్రీమతి & శ్రీ డా. పైడి వెంకట రమణమూర్తి దంపతులు, శ్రీవారి సేవా సమితి ప్రతినిధి కాండూరి వెంకట శేషాచల ప్రసాద్ (హిమాంశు ప్రసాద్), హరిభాను ప్రసాద్, వివిఎస్ఎన్ శాస్త్రిలతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు ఈ కల్యాణంలో పాల్గొంటారు.

అనంతరం కల్యాణ భక్తులకు శ్రీవారి ప్రసాదాన్ని అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# లంక బౌలర్లకు చుక్కలు చూపించారు



ఢిల్లీ: ఫిరోజ్‌షా కోట్ల మైదానం వేదికగా జరుగుతోన్న మూడో టెస్టులో తొలి రోజు భారత్ అదరగొట్టింది. విజయ్, కోహ్లి శతకాలతో రాణించడంతో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా నాలుగు వికెట్లు నష్టపోయి 371 పరుగులు చేసింది. కెప్టెన్ విరాట్ కోహ్లి (186 బంతుల్లో 156 నాటౌట్; 16x4), రోహిత్ శర్మ (6) క్రీజులో ఉన్నారు. అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఓపెనర్లు మురళీ విజయ్, శిఖర్ ధావన్ శుభారంభం అందించారు. తొలి వికెట్‌కు 42 పరుగులు జోడించాక చెత్త షాట్ ఆడిన ధావన్ (23) పదో ఓవర్ చివరి బంతికి వికెట్ అవుటయ్యాడు. పుజారా కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలువలేకపోయాడు. 23 పరుగుల వద్ద గామేజ్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ధావన్, పుజారా అవుటయ్యాక క్రీజులోకి అడుగుపెట్టిన విరాట్ కోహ్లి విజయ్‌తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. వన్డే తరహాలో ఆడిన కోహ్లి 52 బంతుల్లోనే 51 పరుగులు చేసి టెస్టుల్లో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీని ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలోనే టెస్టుల్లో 5 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో నిలకడగా ఆడిన విజయ్ లంకపై వరుసగా రెండో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. టీ విరామం తర్వాత విరాట్ కూడా సెంచరీ సాధించాడు. 110 బంతుల్లోనే శతకం పూర్తి చేసిన విరాట్‌కు టెస్టుల్లో ఇదే ఫాస్టెస్ట్ సెంచరీ కావడం విశేషం. మరో ఐదు ఓవర్లలో ఆట ముగుస్తుందనగా 155 పరుగుల వద్ద సందకన్ బౌలింగ్‌లో విజయ్ వెనుదిరిగాడు. దీంతో మూడో వికెట్‌కు కోహ్లి, విజయ్ నెలకొల్పిన 283 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత వచ్చిన రహానే (1)ను కూడా సందకన్ పెవిలియన్ చేర్చాడు. చివర్లో కోహ్లికి రోహిత్ శర్మ జత కలవడంతో భారత్ 371/4 వద్ద తొలి రోజును ముగించింది. **కోహ్లి రికార్డులు:** ఈ సిరీస్‌లో వరుసగా వరుసగా మూడో శతకం బాదిన కోహ్లి.. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో సెంచరీలు సాధించిన తొలి కెప్టెన్‌గా రికార్డు నెలకొల్పాడు. కోహ్లికి టెస్టుల్లో ఇది 20వ శతకం కాగా, ఈ ఏడాది 11వ సెంచరీ కావడం విశేషం. తద్వారా ఒకే క్యాలెండర్ ఇయర్లో అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాళ్ల జాబితాలో కోహ్లి రెండో స్థానానికి చేరుకున్నాడు. కోహ్లి 105 ఇన్నింగ్స్‌ల్లో టెస్టుల్లో 5 వేల పరుగులు పూర్తి చేశాడు. భారత్ తరఫున వేగంగా 5 వేల పరుగులు పూర్తి చేసిన నాలుగో ఆటగాడు కోహ్లి. కోహ్లి అన్ని ఫార్మాట్లూ కలుపుకొని 16 వేల పరుగులు సాధించాడు. 350 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించి ఫాస్టెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. కెప్టెన్‌గా కోహ్లి టెస్టుల్లో 3 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. విరాట్ 50 ఇన్నింగ్స్‌ల్లో 13 సెంచరీ సాయంతో ఈ ఫీట్ సాధించాడు. టెస్టుల్లో ఒకే రోజు భారత బ్యాట్స్‌మెన్ 150కి పైగా పరుగులు చేయడం ఇదే తొలిసారి.

### ఆహార తయారీ రంగానికే

# కేంద్రం అధిక ప్రాధాన్యత

**కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతికి విశాఖలో ఘనస్వాగతం**



విశాఖ సిటీ: సెంట్రల్ ఫుడ్ ప్రాసెసింగ్ మినిస్టర్ సాధ్వి నిరంజన్ జ్యోతికి విశాఖలో బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. యానాంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చిన ఆమె విశాఖలోని బీజేపీ నాయకులు కె.రవీంధ్ర, పరశు రామరాజు, ఎంఎల్ ఎన్ శ్రీనివాస్, అన్నాజీరావు, విశాఖ నగర మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రేమకుమారి తదితరులు పాల్గొని ఆమెకు ఘనంగా అభినందనలు తెలియజేశారు. స్థానిక మారియట్ హోటల్‌లో స్థానిక నేతలతో సమావేశం అయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆహార తయారీ రంగానికి కేంద్రం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగానే పలు పరిశ్రమల ఏర్పాటు కూడా జరుగుతుందని అన్నారు.


అంధ్రప్రదేశ్‌లోనే పరిశ్రమల ఏర్పాటు ఆనందంగా ఉందన్నారు.

మంత్రిని కలిసిన వారిలో బీజేపీ అంధ్రప్రదేశ్ ఇన్చార్జి పురిఘళ్ల రఘురామ్, స్థానిక



సెంట్రల్ ఫుడ్ ప్రాసెసింగ్ మినిస్టర్ సాధ్వి నిరంజన్ జ్యోతికి పుష్పగుచ్ఛమిచ్చి సన్మానిస్తున్న నగర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రేమకుమారి

### కిదాంబి శ్రీకాంత్‌కు డిప్యూటీ కలెక్టర్ హోదా



అమరావతి: భారత షట్లర్, తెలుగుతేజం కిదాంబి శ్రీకాంత్‌కు ఏపీ ప్రభుత్వం సమున్నత హోదా కల్పించింది. అతడికి డిప్యూటీ కలెక్టర్ హోదా కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ శనివారం (డిసెంబర్ 2) బిల్లుకు ఆమోదం తెలిపింది. ఒలింపిక్ పతక విజేత పీవీ సింధుకు కూడా ఏపీ ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్ హోదా కల్పించిన సంగతి తెలిసిందే. కిదాంబి శ్రీకాంత్ స్వస్థలం గుంటూరు. శ్రీకాంత్ ఈ ఏడాది తన కెరీర్‌లోనే అత్యుత్తమంగా ప్రపంచ పురుషుల సింగిల్స్‌లో ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి ఎగబాకి సత్తా చాటాడు. డిసెంబరు 13 నుంచి 17 వరకు దుబాయ్‌లో జరగనున్న బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ సూపర్ సిరీస్ ఫైనల్స్‌కు అర్హత సాధించాడు.

శ్రీకాంత్ ఈ ఏడాది 4 సూపర్ సిరీస్ టైటిల్స్‌ను కైవసం చేసుకున్నాడు. జూన్‌లో ఇండోనేషియా ఓపెన్, ఆస్ట్రేలియన్ ఓపెన్ నెగ్గిన శ్రీకాంత్ అక్టోబరులో డెన్మార్క్ ఓపెన్, ఆ తర్వాత ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ నెగ్గి ఒకే ఏడాది నాలుగు సూపర్ సిరీస్ టైటిళు గెలిచిన తొలి భారతీయుడిగా రికార్డు సృష్టించాడు.









Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com